# తీన్మార్

teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి: 04 | సంచిక: 271 | చీఫ్ ఎడిటర్: రెడ్డి శేఖర్ | పేజీలు : 8 | మంగళవారం 7 ఏప్రిల్ 2026 | వెల : 5-00

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad


## 1,000 ఫాస్ట్‌ట్యాగ్ బ్యాలెన్స్ గెలవండి

- ఎన్‌హెచ్ పై అపరిశుభ్ర మరుగుదొడ్ల ఫోటో తీయండి
- కేంద్ర రవాణా శాఖ సరికొత్త ఛాలెంజ్
- క్లీన్ టాయిలెట్ పిక్చర్ ఛాలెంజ్ ప్రారంభం



## రాష్ట్ర వైద్యరంగంలో విప్లవం



- అందుబాటులోకి హెల్త్ ఏటీఎంలు
- ఒకే మెషీన్‌తో 132 రకాల పరీక్షలు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సేవలు
- క్షణాల్లోనే రోగ నిర్ధారణ
- రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ ఏటీఎంల విస్తరణకు కసరత్తు

**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):** ప్రజలకు మరింత నాణ్యతతో మెరుగైన ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా మరో కీలక అడుగులు వేస్తోంది. టెక్నాలజీతో కూడుకున్న హెల్త్ ఏటీఎంలను

- మిగతా 2లో





## ఒకవైపు వానలు..
# మరోవైపు ఎండలు

### ఉత్తరాంధ్ర, కోస్తాలో భారీ వర్షాలు

### తెలుగు రాష్ట్రాల్లో వెథర్ అలెర్ట్

- రాయలసీమ, దక్షిణ తెలంగాణలో భానుడి ప్రతాపం
- 39 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రతలు
- ఏప్రిల్ 10 వరకు భిన్నమైన వాతావరణం
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచన

**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఐదు రోజుల పాటు వాతావరణం భిన్నంగా ఉండబోతోంది. తుఫాన్లు, వాయుగుండం ప్రభావంతో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, మరికొన్ని చోట్ల భానుడి ప్రతాపం కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణశాఖ అధికారుల ప్రకారం.. ఆస్ట్రేలియా సమీపంలో 'మైలా', 'వలను' అనే రెండు తుఫాన్లు ఏర్పడ్డాయి. తుఫాన్లతో పాటు హిందూ మహాసముద్రంలో కొనసాగుతున్న 'ఇందుసా' వాయుగుండం ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. దీనికి తోడు అరేబియా సముద్రం నుంచి బంగాళాఖాతం వరకు ఉపరితల ద్రోణి ఏర్పడటంతో ఏప్రిల్ 6 నుండి 10వ తేదీ

- మిగతా 2లో



## కార్యకర్తల త్యాగాలకు ప్రధాని నీరాజనం

- ఇండియా ఫస్ట్ సిద్ధాంతంతోనే అడుగులు
- ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం
- వికసిత భారత్ నిర్మాణానికి పిలుపు

2లో

## తులం బంగారం సహా అన్ని హామీలు నెరవేరుస్తాం



- మాట నిలబెట్టుకున్నాకే మళ్లీ ఓట్లు అడుగుతాం
- బీఆర్ఎస్ '420' ఆరోపణలపై మంత్రి ధ్వజం
- మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు

2లో

## కొత్త పార్టీ దిశగా కవిత అడుగులు



- ప్రముఖులతో వరుస భేటీలు
- రిటైర్డ్ డీజీ డీటీ నాయక్‌తో రాజకీయ సమీకరణాలపై చర్చ
- బంజారా నేతలకు కొత్త పార్టీలోకి ఆహ్వానం

2



## అభివృద్ధిలో రాజకీయం
# చూడబోం

- జూన్‌లో ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన
- ప్రాణహిత ప్రాజెక్టుపై కీలక ప్రకటన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):** రాజకీయాల్లో నాయకుడి పట్ల విశ్వాసం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొదలు పెట్టి 1400 కి.మీ మేర సాగిందన్నారు. నాడు ఇక్కడి ప్రజలు ఇచ్చిన ధైర్యంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని తాము అధికారంలోకి వచ్చాక ఆదిలాబాద్ జిల్లా మీద ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. సోమవారం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు ఉన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఆ తర్వాత అభివృద్ధిపైనే పార్టీలకు అతీతంగా పని చేస్తున్నామన్నారు. తమ సమస్యలు, ప్రశ్నలు లేవనెత్తి ప్రభుత్వం నుంచి

- మిగతా 2లో



## దేశంలో నిత్యావసరాలకు
# కొరత లేదు

- అవసరానికి మించి గోధుమలు, బియ్యం నిల్వలు
- హోర్ముజ్ జలసంధిని దాటిన ఎల్‌పీజీ నౌకలు
- వివిధ దేశాల మంత్రులతో జైశంకర్ చర్చలు

2లో

## ఆదిత్య డిగ్రీ కాలేజీల అడ్మిషన్ల అక్రమం




- ఉస్మానియా యూనివర్శిటీ సంచలన ప్రకటన
- అనుమతులు లేవు.. అఫ్లియేషన్ లేదు
- విద్యార్థులు మోసపోవద్దని ఓయూ హెచ్చరిక

2



## పిల్లలకు డిజిటల్ వ్యసనం వద్దు

స్మార్ట్‌ఫోన్ వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం

పిల్లలకు సమయాన్నివ్వండి : సీపీ సజ్జనార్ పిలుపు

2లో



## కేరళ సీఎంకు రేవంత్ రెడ్డి 6 పేజీల సుదీర్ఘ లేఖ

- నీ పో మోనే అంటూ పదునైన కౌంటర్
- సోషల్ మీడియా వేదికగా ముదిరిన సిఎంల మాటల యుద్ధం

2



## కొత్త పార్టీ దిశగా కవిత అడుగులు

హైదరాబాద్, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో కల్వకుంట్ల కవిత తన కసరత్తు వేగవంతం చేశారు. ఈ మేరకు ప్రముఖులతో సమావేశమై కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో సోమవారం రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత అక్కడ మర్యాదపూర్వకంగా ఆయనతో పాటు పలువురు బంజారా ప్రముఖులతో సమావేశమయ్యారు. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు, తెలంగాణలో బంజారా సమాజం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆరా తీశారు.

**పార్టీలోకి ఆహ్వానం:**

బంజారా ప్రముఖులు తాము ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీకి సలహాలు, సూచనలు అందజేయాలని ఈ సందర్భంగా కవిత కోరారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారికి తాము ఏర్పాటు చేయబోయే పార్టీలోకి స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిథ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని తాము ఏర్పాటు చేయబోయే పార్టీలకు బంజారా సమాజానికి సముచిత అవకాశాలు ఇస్తామని కవిత హామీ ఇచ్చారు.

## రాష్ట్ర వైద్యరంగంలో విప్లవం

-మొదటిపేజీ తరువాయి

తీసుకురావాలని యోచిస్తోంది. హెల్త్ ఏటీఎంలు అని పిలిచే ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్టింగ్ మెషీన్‌లను ఏర్పాటుకు శ్రీకారం చుట్టబోతోంది. పైలట్ ప్రాతిపదికన పరీక్షించిన ఈ ప్రాజెక్టులో సానుకూల ఫలితాలను రావడంతో ఇక ఈ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా అధికారులు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**132 టెస్టులు ఒకే చోట:**

రద్దీగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రులో రోగ నిర్ధారణ సేవలను బలోపేతం చేసే ఉద్దేశంతో 2025 ఆగస్టులో కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రి, మలక్ పేట్ ఏరియా ఆసుపత్రిలో పైలట్ ప్రాజెక్టు కింద ఈ ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్టింగ్ మెషీన్లను ఏర్పాటు చేశారు. అత్యాధునిక ఇంటిగ్రేడెట్ వైద్య పరికరాలతో పని చేసే ఈ హెల్త్ ఏటీఎంలు రోగి బాడీని స్కాన్ చేసి బీపీ, రక్తంలో ఆక్సిజన్ స్థాయి, బరువు, ఎత్తు, బాడీ టెంపరేచర్ తో పాటు డెంగ్యూ, మలేరియా, యూరిన్, కొలెస్ట్రాల్, ఈసీజీ, షుగర్, హెచ్ఔడీ వంటి 132 పరీక్షలను ర్యాపిడ్ టెస్టుల రూపంలో వేగంగా పూర్తి చేస్తాయి. ఈ పరికరాలు రోగి డిజిటల్ హెల్త్ కార్డులను సిద్ధం చేసి వాటిని భద్రపరుస్తుంది. ఈ హెల్ట్ ఏటీఎంలలో పరీక్షలు చేయించుకున్న రోగుల నమూనాలను టీ డయాగ్నోస్టిక్ కేంద్రాలు, ప్రైవేట్ డయాక్నోస్టిక్ సెంటర్లకు సైతం పంపించారు. ఇక్కడ కూడా ఒకే రకమైన ఫలితాలు రావడంతో హెల్త్ ఏటీఎంల పనితీరు బాగుందనే అంచనాకు వచ్చిన అధికారులు వీటిని మరిన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.

## కేరళ సీఎంకు రేవంత్ రెడ్డి 6 పేజీల సుదీర్ఘ లేఖ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ, కేరళ ముఖ్యమంత్రుల మధ్య సోషల్ మీడియా వేదికగా సాగుతున్న మాటల యుద్ధం ఇప్పుడు ఒక కీలక మలుపు తిరిగింది. కేరళ సీఎం పినరయి విజయన్ చేసిన ట్వీట్లకు కౌంటర్‌గా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏకంగా ఆరు పేజీల సుదీర్ఘ లేఖను రాశారు. కేరళ అభివృద్ధి మోడల్‌లోని లోపాలను ఎత్తిచూపుతూనే, తెలంగాణలో గత 28 నెలల్లో సాధించిన ప్రగతిని ఆయన ఈ లేఖలో వివరించారు. పినరయి విజయన్ ఉటంకించిన గణాంకాలన్నీ 2023-24 నాటివని, అవి తెలంగాణలో గత ప్రభుత్వ పాలన చివరి దశకు సంబంధించినవని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మేము అధికారంలోకి వచ్చి 28 నెలలే అయ్యింది, మీరు 120 నెలలుగా అధికారంలో ఉన్నారు. 70 ఏళ్ల కేరళ ప్రస్థానాన్ని మా 28 నెలల పాలనతో పోల్చడం తగదు అని ఆయన హితవు పలికారు.

**అభివృద్ధి గణాంకాలు**

తెలంగాణ జీఎస్‌డీపీ 10.1% వృద్ధి రేటుతో జాతీయ సగటు (9.9%) కంటే ఎక్కువగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దక్షిణాదిలోనే అత్యధిక తలసరి ఆదాయం (?3.79 లక్షలు) కలిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని పేర్కొన్నారు. రైతు భరోసా, ?2 లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మరియు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. కేరళలో యువత ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారని, అక్కడ పారిశ్రామికాభివృద్ధి కుంటుపడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో కేవలం 28 నెలల్లోనే 67,763 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామని, హైదరాబాద్‌ను గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా మార్చామని తెలిపారు.

**అవినీతి ఆరోపణలు, బీజేపీతో సంబంధం**

కేరళలో జరిగిన 'గోల్డ్ స్మగ్లింగ్' కేసును, శబరిమల ఆలయ బంగారం తాపడం విషయంలో జరిగిన అక్రమాలను రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గాంధీ కుటుంబాన్ని వేధిస్తోందని, కానీ కేరళ సీఎం కార్యాలయంపై వస్తున్న ఆరోపణల విషయంలో సీబీఐ ఎందుకు మౌనంగా ఉందో ప్రజలకే వదిలేస్తున్నానని ఆయన వ్యాఖ్యానించారు. అయితే లేఖ చివరలో రేవంత్ రెడ్డి ఒక ఆసక్తికరమైన ముగింపు ఇచ్చారు. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటించిన 'నరసింహం' సినిమాలోని ప్రసిద్ధ డైలాగ్ "నీ పో మోనే విజయన్" (నువ్వు వెళ్లు బాబు విజయన్) అని ఉటంకిస్తూ కేరళ సీఎంకు సెటైర్ వేశారు. అలాగే, ఏప్రిల్ 7న తిరువనంతపురం వచ్చి నేరుగా గణాంకాలతో చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆహ్వానించారు. తెలంగాణ అభివృద్ధిని విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని రేవంత్ రెడ్డి ఈ లేఖ ద్వారా హితవు పలికారు.

## దేశంలో నిత్యావసరాలకు కొరత లేదు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):

పశ్చిమాసియాలో యుద్ధం వేళ దేశంలో నిత్యావసరాల లభ్యత, వాటి ధరలపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. నిత్యావసర ధరల్లో పెద్దగా మార్పులు లేవని బఫర్ స్టాక్స్ తగినంతగా ఉన్నాయని కేంద్రం స్పష్టం చేసింది. సోమవారం ఢిల్లీలో వివిధ మంత్రిత్వ శాఖల తరపున మీడియాతో అధికారులు మాట్లాడారు. కేంద్ర ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి సి.శిఖ మాట్లాడుతూ దేశంలో గోధుమలు, బియ్యం నిల్వలు అవసరానికి మించి అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బఫర్ స్టాక్ నిబంధనల కంటే మూడు రెట్లు అధికంగా నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద గోధుమలు సుమారు 222 లక్ష మెట్రిక్ టన్నులు, బియ్యం: సుమారు 380 లక్ష మెట్రిక్ టన్నులు ఉన్నాయని తెలిపారు. ఈ నిల్వలు ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలను తీర్చడమే కాకుండా, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా ఎదుర్కోవడానికి సరిపోతాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు.భారతదేశానికి కీలక భాగస్వామ్య దేశాలైన ఇండోనేషియా, మలేషియా, రష్యా, ఉక్రెయిన్, అర్జెంటీనా మరియు బ్రెజిల్ నుండి దిగుమతులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని శిఖ తెలిపారు.

**భారతీయ నౌకలు సురక్షితం**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ హర్మూజ్ జలసంధి మరియు పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ఉన్న భారతీయ నౌకలు, సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని కేంద్ర నౌకాయాన మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముకేష్ మంగళ్ స్పష్టం చేశారు. గత 24 గంటల్లో భారతీయ జెండా ఉన్న నౌకలపై ఎలాంటి దాడులు లేదా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, గత రెండు రోజుల్లో భారతీయ జెండాతో ప్రయాణిస్తున్న 'గ్రీన్ సంఘ్వి, 'గ్రీన్ ఆశా' అనే రెండు ఎల్‌పీజీ నౌకలు అత్యంత కీలకమైన హోర్మూజ్ జలసంధిని దాటి సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకున్నాయని ఆయన వివరించారు.

**ముమ్మర దౌత్య ప్రయత్నాలు:**

పశ్చిమాసియా ఉద్రిక్తతలపై భారత్ ముమ్మర దౌత్య పరమైన ప్రయత్నాలు చేస్తోందని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. శాంతిని నెలకొల్పేందుకు,తాజా పరిణామాలను సమీక్షించేందుకు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పలు దేశాల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నారని చెప్పారు. ఆదివారం జైశంకర్ యూఏఈ మరియు ఖతార్ విదేశాంగ మంత్రులతో ఫోన్ ద్వారా మాట్లాడి ప్రాంతీయ భద్రత, వాణిజ్య మార్గాలపై నెలకొన్న ఆందోళనలపై చర్చించినట్లు వెల్లడించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి స్వయంగా జైశంకర్‌కు ఫోన్ చేసి మాట్లాడి పశ్చిమాసియాలో జరుగుతున్న ఘర్షణలు మరియు ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.

## భూసార పరీక్షలతో సాగు విప్లవం

**జియో ట్యాగింగ్‌తో మట్టి నమూనాల సేకరణ**

**30 వేల మంది వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ**

**కొడంగల్ పైలట్ ప్రాజెక్ట్‌తో శ్రీకారం**

**ఇక్రిశాట్‌లో 128 మంది వాలంటీర్లకు ట్రైనింగ్**




హైదరాబాద్, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):

భూసార పరీక్షల ఆధారంగా రైతులకు పంటల ఎంపికపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించేందుకు ప్రభుత్వం 'భూసార హెల్త్ కార్డు'ను కీలకంగా తీసుకొస్తోంది. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. మొదట పైలట్ ప్రాజెక్ట్‌గా కొడంగల్ నియోజకవర్గంలో 128 మంది వలంటీర్లకు ఈ నెల 6న ఇక్రిశాట్‌లో ట్రైనింగ్ నిర్వహించనున్నారు. మట్టి నమూనాల సేకరణలో పాటించాల్సిన పద్ధతులు, విశ్లేషణా విధానాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించనున్నారు. అనంతరం ఈ నెల 8 నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మరో 1000 మందికి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. దశలవారీగా మొత్తం 30 వేల మంది వలంటీర్లకు శిక్షణ పూర్తి చేసి, గ్రామాల వారీగా పంపాలని వ్యవసాయ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. మట్టి నమూనాలు సేకరించే సమయంలో జియో ట్యాగింగ్ వంటి ఆధునిక విధానాలను కూడా వినియోగించనున్నారు. శిక్షణ పొందిన వలంటీర్లు గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండి సాగు సలహాలు ఇవ్వనున్నారని అధికారులు చెప్తున్నారు.
ముఖ్యంగా భూసార హెల్త్ కార్డులు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించనున్నాయి. మట్టి పరీక్ష ఫలితాల ఆధారంగా ఏ పంటలు వేస్తే అధిక దిగుబడి వస్తుందో స్పష్టంగా సూచనలు ఇవ్వనున్నారు. రసాయనిక ఎరువుల అధిక వినియోగంతో భూమి నిస్సారమవుతున్న తరుణంలో ఈ నివేదికలు రైతులకు దిక్సూచిలా పని చేస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. భూమిలో ఉన్న పోషకాల స్థాయిని తెలుసుకోవడం వల్ల అవసరానికి మించి యూరియా, డిఏపీ వంటి ఎరువులు వాడాల్సిన అవసరం తగ్గుతుంది. దీంతో రైతుల పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా సూక్ష్మ పోషకాలైన జింక్, బోరాన్, ఇనుము వంటి లోపాలను గుర్తించి సరిచేయడం వల్ల పంట నాణ్యత, దిగుబడి పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

## ఒకవైపు వానలు.. మరోవైపు ఎండలు

-మొదటిపేజీ తరువాయి

వరకు ఏపీ, తెలంగాణల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏప్రిల్ 6 మధ్యాహ్నం తర్వాత ఉత్తరాంధ్ర నుంచి కోస్తాంధ్ర వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. వర్షంతో పాటు పిడుగులుకూడా పడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక రాయలసీమలో ఎండ ప్రభావం తీవ్రంగా ఉంటుందని, ఉష్ణోగ్రతలు అధిక స్థాయిలో నమోదవుతాయని స్పష్టం చేశారు. 39 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇటు తెలంగాణలోనూ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణలో ఉదయం నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, సాయంత్రం వేళ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని, 26 కి.మీ వేగంతో ఈదురుగాలులు కూడా వీస్తాయని తెలిపింది. హైదరాబాద్, దక్షిణ తెలంగాణలో ఎండ తీవ్రత కొనసాగుతుందని, గరిష్టంగా 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది. రానున్న రోజుల్లో ఎండలు మరింత ముదిరే అవకాశం ఉన్నందున మధ్యాహ్నం పూట అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు ఎండ ప్రభావానికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.

## కార్యకర్తల త్యాగాలకు ప్రధాని నీరాజనం

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలకు ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పెషల్ విషెస్ చెప్పారు. దశాబ్దాలుగా పార్టీ ఎదుగుదల కోసం అంకితభావంతో పనిచేసిన కోట్లాది మంది కార్యకర్తల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. 'దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ కార్యకర్తలకు స్థాపనా దినోత్సవ శుభాకాంక్షలు. 'ఇండియా ఫస్ట్' అనే సిద్ధాంతంతో మన పార్టీ ఎల్లప్పుడూ సమాజ సేవలో అగ్రభాగాన నిలుస్తోంది. నిస్వార్థ సేవ, అచంచలమైన అంకితభావం, సుపరిపాలన పట్ల ఉన్న మక్కువ మా కార్యకర్తల సొంతం' అని ప్రధాని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో క్షేత్రస్థాయి కార్యకర్తలు అలుపెరగని కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు.

**ప్రజల సంక్షేమమే ముఖ్యం**

బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమాన్ని తన దార్శనికతకు కేంద్ర బిందువుగా ఉంచుకుంటుందని ప్రధాని స్పష్టం చేశారు. కేంద్రంలోనూ, వివిధ రాష్ట్రాల్లోనూ బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో ఇది ప్రతిబింబిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తోందని తెలిపారు. వికసిత భారతాన్ని నిర్మించాలనే సంకల్పానికి బీజేపీ కట్టుబడి ఉంది. మనందరి సమిష్టి కృషితో ఈ విజన్ ముందుకు సాగాలి. భారతదేశాన్ని పురోగతి, శ్రేయస్సులో కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నా అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు.

## తులం బంగారం సహా అన్ని హామీలు నెరవేరుస్తాం

హైదరాబాద్, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలపై జోరుగా చర్చ నడుస్తోంది. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రధానమైన హామీలు అమలు చేయకుండా మొండి చేయి చూపించిందని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తుంటే మేమిచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అధికార పక్షం కౌంటర్ ఇస్తోంది. ఈ క్రమంలో హామీల అమలుపై తాజాగా మంత్రి శ్రీధర్ బాబు హాట్ కామెంట్స్ చేశారు. మేమిచ్చిన వాటిల్లో మెజార్టీ హామీలు అమలవుతున్నాయని మిగతావి కూడా త్వరలోనే అమలు చేయబోతున్నామని చెప్పారు. తాజాగా ఓ యూట్యూబ్ చానల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన అనేక అంశాలపై మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై స్పందిస్తూ మేమిచ్చిన అన్ని హామీలు నూటికి నూరు శాతం అమలు చేయబోతున్నామని, తులం బంగారం హామీ కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

**హామీల అమలు తర్వాతే ఎన్నికలకు:**

ఈ ఐదేళ్ల టర్మ్ లోపే మేమిచ్చిన హామీలన్నీ అమలు చేశాకే మళ్లీ ప్రజల వద్దకు వెళ్తామన్నారు. మేము ఇచ్చిన మేనిఫెస్టోలో 420 హామీలు లేవని కావాలనే నంబర్ చెప్పి ప్రజలను పక్కదారి పట్టించేలా బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్?కు ప్రజలకు ఏ రకంగా పక్కదారి పట్టించాలనే జిమ్మిక్కు తెలుసు. మేము చాలా ప్రాక్టికల్ గా ఉంటూ ప్రజలకు ఆచరణ యోగ్యమైన కార్యక్రమాలు చేపడదామని చూస్తున్నాం. కొద్దిగా ఆలస్యం అయినా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చూస్తున్నామన్నారు.

**సీఎంకు, మంత్రులకు మధ్య గ్యాప్?పై:**

ముఖ్యమంత్రి ఓ కెప్టెన్?గా ముందుకు వెళ్తున్నారని కెబినెట్ మంత్రులంతా సీఎంతో సమన్వయంతో పని చేస్తున్నారని శ్రీధర్ బాబు క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు మధ్య విభేదాలు ఉన్నాయని మీడియాలో వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. పీసీసీ రేస్?లో శ్రీధర్ బాబు ఉన్నారు అని జరుగుతున్న ప్రచారంపై స్పందిస్తూ బీసీ బిడ్డ మహేశ్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని చెప్పారు. మేము అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ప్రతిపక్షాలు కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఈ పద్ధతి మానుకోవాలన్నారు.

## పిల్లలకు డిజిటల్ వ్యసనం వద్దు

హైదరాబాద్, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):

హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ పిల్లల తల్లిదండ్రులకు కీలక విజ్ఞప్తి చేశారు. వేసవి వినోదం డిజిటల్ వ్యసనం కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని తెలుపుతూ ఎక్స్ వేదికగా కీలక సందేశాన్ని ఇచ్చారు. అందులో ఒకప్పుడు వేసవి సెలవులంటే అమ్మమ్మ ఊరి జ్ఞాపకాలు, పచ్చని చెరువు గట్లు, మైదానాల్లో ఆటపాటల కోలాహలంతో బాల్యం ఎంతో హాయిగా గడిచేది. కానీ నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, పిల్లల బాల్యం కేవలం ఐదు అంగుళాల స్మార్ట్ ఫోన్ తెరకే పరిమితమై పోవడం పట్ల సైబరాబాద్ సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పనుల్లో నిమగ్నమై పిల్లలకు నాణ్యమైన సమయాన్ని కేటాయించ లేకపోవడం వల్లే, వారు డిజిటల్ మాయాజాలంలో చిక్కుకుని తీవ్రమైన ఒంటరితనానికి గురవుతున్నారని ఆయన గుర్తు చేశారు. స్మార్ట్ ఫోన్ వాడకం కేవలం వినోదానికే పరిమితం కాకుండా, అది ఒక వ్యసనంగా మారుతోందని సీపీ హెచ్చరించారు. సోషల్ మీడియాలో అపరిచితుల ఉచ్చులో పడటం, గంటల తరబడి రీల్స్ చూడటం వంటి వాటికి బానిసలై పిల్లలు నిద్రాహారాలు మానేస్తున్నారని, ఇది వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా ఉజ్వల భవిష్యత్తును పాడు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా చిన్నపాటి మందలింపులకే మనస్తాపం చెంది ఇల్లు వదిలి వెళ్లిపోతున్న సంఘటనలు ఇటీవల హైదరాబాద్ లో తరచుగా వెలుగులోకి వస్తుండటం ఆయా కుటుంబాల్లో తీరని మనోవేదనను మిగిలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.
అందుకే ఈ వేసవి సెలవుల్లో పిల్లలకు గ్యాడ్జెట్ల కంటే తల్లిదండ్రుల సమయాన్ని కానుకగా ఇవ్వాలని సీపీ సజ్జనార్ సూచించారు. పిల్లలు ఇంటర్‌నెట్‌లో ఏం చూస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే అంశాలపై నిరంతరం నిఘా ఉంచాలని, ముఖ్యంగా పరీక్షల ఫలితాల సమయంలో వారికి కొండంత భరోసానిస్తూ సరైన దిశానిర్దేశం చేయాలని కోరారు. పిల్లల ప్రతి కదలికను గమనిస్తూ వారిని సన్మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులదేనని, వారి అప్రమత్తతే బిడ్డల బంగారు భవిష్యత్తుకు శ్రీరామరక్ష అని ఆయన స్పష్టం చేశారు.

# అభివృద్ధిలో రాజకీయం చూడబోం

-మొదటిపేజీ తరువాయి

పనులు సాధించుకునేలా చట్టసభల్లోనూ అవకాశం ఉండాలని బహిరంగ వేదికలపై కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలను మాట్లాడిస్తున్నామన్నారు. ఈ సంప్రదాయాన్ని తెలంగాణలో కొనసాగించాలనుకుంటున్నాం. తెలంగాణ అంటే రాజకీయ విలువలకు వేదిక, పరస్పర గౌరవానికి ప్రతీక అని ఈ దేశానికి ఆదర్శంగా నిలబడేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. గతంలో ఇలాంటి సంస్కృతి ఉందా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అధికార పక్షం మీటింగ్ ఉంటే ప్రతిపక్ష నేతలను నిర్బంధించేవారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. కొంత మంది మైక్ దొరికితే ఏం మాట్లాడుతున్నామో విచక్షణ కోల్పోయి మాట్లాడితే పేదలకు నష్టం జరుగుతుందన్నారు. పద్ధతి ప్రకారం పద్ధతి ప్రకారం లేవనెత్తితే పరిష్కారం లభిస్తుందన్నారు.

**పార్టీలకు అతీతంగా అభివృద్ధి:**

ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు నిధులు, పథకాలు మంజూరు చేస్తున్నామని అక్కడ మా ఎమ్మెల్యేలు లేకపోయినా అక్కడి ప్రజలు మావారు అని అన్నారు. బోథ్, నిర్మల్?లో మా ఎమ్మెల్యేలు లేరని అయినా అక్కడ అభివృద్ధి ఆగడం లేదన్నారు. మా పార్టీకి ఓటు వేస్తేనే అభివృద్ధి చేస్తామని చెప్పడం లేదన్నారు. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ. 10 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు.

**జిల్లాల పునర్వ్యవస్థీకరణపై**

కేంద్ర ప్రభుత్వం మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల సరిహద్దులు మార్చవద్దని ఆదేశాలు ఇచ్చింది. 2027 మార్చి 31 వరకు వీటిలో మార్పులు అవకాశం లేదన్నారు. ఆ తర్వాత ప్రభుత్వం ఓ జ్యుడిషియల్ కమిషన్ వేసి బోథ్ ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలనే డిమాండ్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు.

**తొందరలోనే తమ్మిడి హెట్టి నుంచి ప్రాణహిత:**

తొందరలోనే తమ్మిడి హెట్టి నుంచి ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామన్నారు. ఆదిలాబాద్ ను నీళ్లు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటామన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును ప్రారంభించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సర్వేలు చేయిస్తున్నారు. అంచనాలు సిద్ధం అవుతున్నాయన్నారు.


**ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్టు:**

తొందరలోనే ఆదిలాబాద్?లో ఎయిర్ పోర్టు రాబోతోందన్నారు. వీలైతే జూన్ 2వ తేదీన శిలాఫలకం వేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ ప్రాంతాని పర్యాటక ప్రాంతంగానే కాగు వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయబోతున్నామ్నారు. త ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించిన భూ సేకరణ వేగంగా జరుగుతోందన్నారు. తొందరలోనే ఆదిలాబాద్?లో యూనివర్సిటీ నిర్మించి ప్రారంభోత్సవానికి త్వరలోనే మళ్లీ వస్తానన్నారు. బాసర ఆలయాన్ని విస్తరించే పనులను ప్రారంభించుకున్నామన్నారు. దేశంలోనే బాసర ఆలయాన్ని గొప్పగా తీర్చిదిద్దడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి రెండు నెలలోకో సారి ఈ జిల్లాకు వస్తూనే ఉంటానని వచ్చినప్పుడల్లా నిధులు తెస్తునే ఉంటామన్నారు.

# ఆదిత్య డిగ్రీ కాలేజీల అడ్మిషన్ల అక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):
రాష్ట్రంలో ధనార్జనే ధ్యేయంగా కొత్త కాలేజీలు పుట్టుకొస్తున్నాయి. ఇప్పటికే రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల జాప్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలేజీలు ఒకవైపు, దోస్త్ పరిధిలో లేకుండా స్వతంత్రంగా ఎంట్రన్స్ నిర్వహించుకుంటూ విద్యార్థులను ఆకర్షిస్తున్న కాలేజీలు మరొకవైపు ఉన్నాయి. గ్రేటర్ పరిధిలో అఫ్లియేషన్ లేకుండా, ముందస్తు అనుమతులు లేకుండా, మొత్తం 12 బ్రాంచిల్లో ఆదిత్య డిగ్రీకాలేజీ అడ్మిషన్లు చేపడుతున్నాయని విద్యార్థి సంఘాల నుండి విద్యాశాఖకు భారీ ఎత్తున ఫిర్యాదులు అందాయి. దీంతో స్పందించిన ఉస్మానియా యూనివర్శిటీ ఈ కాలేజీలకు యూనివర్శిటీ నుండి ఎలాంటి అనుబంధ గుర్తింపు (అఫ్లియేషన్) లేదని, పాత అనుమతుల పొడిగింపు కూడా లేదని స్పష్టం చేస్తూ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ముఖ్యంగా ఆదిత్య గ్రూప్ ఆఫ్ కాలేజీలకు సంబంధించి వస్తున్న ఆకర్షణీయమైన ప్రకటనలను చూసి విద్యార్థులు అందులో చేరవద్దు. ఒకవేళ చేరితే తదుపరి జరిగే నష్టానికి యూనివర్శిటీ బాధ్యత వహించదని స్పష్టం చేసింది.

**అనుమతులు లేవు.. ప్రచారాలు మాత్రం హోరు**
తెలంగాణ ఉన్నత విద్యామండలి, ఉన్నత విద్యాశాఖ, ఉస్మానియా యూనివర్శిటీ నుండి అధికారికంగా ఎటువంటి అనుమతులు పొందకుండానే, ఆదిత్య డిగ్రీ కాలేజీలు, ఆదిత్య బిజినెస్ స్కూల్ పేరుతో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇస్తున్నట్లు వర్సిటీ అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియా, హోర్డింగులు, పోస్టర్ల ద్వారా ఈ కాలేజీలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల అఫిలియేషన్ లేకుండా అడ్మిషన్లు, అనధికారిక ప్రవేశ పరీక్షలు, తప్పుడు ప్రచారాల ద్వారా


OSMANIA UNIVERSITY : HYDERABAD.

No.412/Registrar' Office /DAA/OU/2026 Dt: 04-04-2026

PRESS NOTE

The general public are hereby informed that till to-date no colleges with name Aditya Degree Colleges or Aditya Business School in and around Hyderabad city have been neither granted nor extended affiliation by Osmania University. Without obtaining approval from the competent authorities like Higher Education Department, Government of Telangana, Telangana Council of Higher Education and Osmania University advertisements are appearing about Aditya Degree Colleges/Aditya Group of Colleges which is violation and against the rules of affiliation.

Therefore, the general public are cautioned not to fall prey to such misleading advertisements of Aditya Degree Colleges/ Aditya Business School and join into such colleges.

REGISTRAR




విద్యార్థులను తప్పుదారి పట్టిస్తున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికే ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థుల అడ్మిషన్లు సైతం తీసుకుంటున్నారని, కాగా, ఈ కాలేజీ దోస్త్ పరిధిలో లేకుండా అడ్మిషన్లు చేపడుతున్నట్లు చెబుతున్నారు. ముందస్తు అడ్మిషన్లు యూనివర్సిటీ అఫిలియేషన్ నిబంధనలకు విరుద్ధమని, యూజీ కోర్సులలో అడ్మిషన్లు సాధారణంగా ఇంటర్మీడియట్ మెరిట్ ఆధారంగా ఇవ్వాలని, కానీ ఆదిత్య డిగ్రీ కాలేజీ స్వతంత్రంగా ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించడం చట్టబద్ధం కాదని చెబుతున్నారు. ఓయూ అధికార యంత్రాంగం తక్షణమే ఆదిత్య డిగ్రీ కళాశాల అఫిలియేషన్ స్థితిని వెంటనే వెల్లడించాలని, అక్రమ అడ్మిషన్లను నిలిపివేయాలని, కాలేజ్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**సీజేఎస్ వరుస ఫిర్యాదులతో స్పందించిన వర్సిటీ**
గత కొంతకాలంగా ఆదిత్య కాలేజీల అక్రమ అడ్మిషన్లు, తప్పుడు ప్రచారాలపై మొదటి నుండి సీజేఎస్ సంస్థ వరుస ఫిర్యాదులు చేస్తోంది. ఫిర్యాదులపై విచారణ చేపట్టిన అధికారులు, సదరు కాలేజీలకు ఎటువంటి అఫ్లియేషన్ లేదని తేల్చారు. నిబంధనలు పాటించకుండా అడ్మిషన్లు చేపడితే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని స్పష్టం చేశారు. ఇదే విషయంపై ఇటీవల సీఎంఓ, ఉన్నత విద్యా మండలికి ఫిర్యాదు చేయడంతో కాలేజీ విషయంలో ఏం చేద్దామనే చర్చ భారీ ఎత్తున జరిగినట్లు ఉన్నత విద్యా మండలి, ఉస్మానియా యూనివర్శిటీ అధికారులు చెబుతున్నారు.

# చౌరబాటుదారులను బాధితులుగా చూపిస్తున్న కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం విమర్శల వర్షం గుప్పించారు. అసోంలో చొరబాటుదారులకు కాంగ్రెస్ మద్దతు ఇస్తోందని, అక్రమ భూఆక్రమణలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అడ్డుకుంటోందని ఆరోపించారు. బార్పేటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణించే చట్టాలను తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, దీని ద్వారా స్వదేశీ ప్రజలు ప్రమాదంలో పడుతుందని మోదీ పేర్కొన్నారు. "బీజేపీ అసోంలోని అక్రమ భూఆక్రమణలను అరికట్టాలని చూస్తోంది. కానీ కాంగ్రెస్ బహిరంగంగానే చొరబాటుదారులకు మద్దతు ఇస్తోంది. పైగా అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్టవేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకిస్తోంది. అసోంలో కాంగ్రెస్ ఎలాంటి చట్టాన్ని తీసుకురావాలని అనుకుంటోందంటే, ఎవరైనా చొరబాటుదారుడు అనే పదాన్ని ఉపయోగిస్తే, వారు జైలుకు వెళ్లే పరిస్థితి వస్తుంది. కాంగ్రెస్? పార్టీ చట్టంలోనే చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణిస్తుంది. దీని వల్ల మెజారిటీ స్వదేశీ ప్రజలు జైలు శిక్ష ముప్పును ఎదుర్కోవాల్సి వస్తుంది." 'శ్రీమంత శంకరదేవ, మాధవదేవ, దామోదరదేవ, హరిదేవ్ మొదలైన వైష్ణవ సాధువుల పవిత్ర మఠాలకు చెందిన వేల బిగాల భూమి బార్పేటలో ఉంది. ఆ భూమిని చొరబాటుదారులు ఆక్రమించుకునేందుకు కాంగ్రెస్ అనుమతించింది. దీనితో చాలా భూభాగం అక్రమ ఆక్రమణలకు గురైంది' అని మోదీ ఆరోపించారు.



**కాంగ్రెస్‌కు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం!**
అసోం సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని నొక్కి చెబుతూ, బోడో సామాజిక వర్గానికి చెందిన 'హుదుమ్ పూజ', కోచ్?-రాజ్?బోంగ్షి వర్గానికి చెందిన 'బాతౌ' అనేవి అసోం సంస్కృతి, ప్రకృతి, విశ్వాసాల మధ్య ఉన్న సామరస్యానికి ఉదాహరణలుగా ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్ర ప్రయోజనాల కంటే, రాజకీయ అధికారానికే అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, అందువల్ల అసోం సంప్రదాయాలకు గొప్ప నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు.

**మహిళా రిజర్వేషన్స్ వల్ల నో ప్రోబ్లం!**
మహిళా రిజర్వేషన్ చట్టం అమలు కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తుండడంపై విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. దీనిపై కూడా మోదీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వల్ల ఏ రాష్ట్ర ప్రాతినిధ్యానికీ భంగం వాటిల్లదని ఆయన పేర్కొన్నారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీల నేతలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాల్లో అమలులో ఉన్న జనాభా నియంత్రణ చర్యల గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

"ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో మేము చర్చించాం. దేశంలోని సోదరీమణుల, కుమార్తెల హక్కులకు సంబంధించిన ఈ పనిని ఏకగ్రీవంగా ముందుకు తీసుకెళ్లాలని మేము అందరినీ కోరాం. అయితే కొందరు వ్యక్తులు ఈ గొప్ప కార్యంపై గందరగోళం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి దేశంలోని అన్ని రాష్ట్రాలు దీనివల్ల ప్రయోజనం పొందుతాయి. దీని వల్ల ఏ రాష్ట్రానికి నష్టం వాటిల్లదు. జనాభా నియంత్రణ ఎక్కువగా ఉన్న ఈశాన్య రాష్ట్రాలు కావచ్చు లేదా దక్షిణాది రాష్ట్రాలు కావచ్చు. వారి ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గదు. మహిళల కోసం అదనపు సీట్లు కేటాయించేలా మేము ఏర్పాట్లు చేస్తున్నాం. అలాగే ప్రస్తుతం ఉన్న సీట్లను మరింత పెంచాల్సిన అవసరం ఉంది. అందుకే, ఈ చట్టాన్ని అందరూ కలిగి ఆమోదించేలా రాజకీయ పార్టీల నేతలపై ఒత్తిడి తీసుకురావాలని నేను ప్రత్యేకంగా అసోం సోదరీమణులను కోరుతున్నాను."

**డీలిమిటేషన్?**
దేశంలోని నియోజకవర్గాల పునర్విభజన కోసం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా నిర్ణయించారు. దీనికి అనుగుణంగా డీలిమిటేషన్ చట్టాన్ని సవరించనున్నారు. ఈ చట్టాన్ని ఆమోదించడానికి 2/3వ వంతు మెజారిటీ అవసరం. అందుకే ప్రతిపక్ష పార్టీల మద్దతు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏప్రిల్? 16 నుంచి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే దీనిపై చర్చించనున్నారు.

# 'సీఎం దేవుడేమీ కాదు!

ప్రధాని నరేంద్ర మోదీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్? ఇద్దరూ 'అహంకారులు' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. వాళ్లిద్దరూ ప్రజలతో కలిసి పనిచేయడం కంటే, వారిపై పాలన సాగించాలనే మనస్తత్వం కలిగినవారని ఆయన ఆరోపించారు. కేరళలోని త్రిస్సూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడిన రాహుల్? గాంధీ, కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్, అధికార ఎల్?డీఎఫ్? మధ్యే ఉంటుందన్నారు. అయితే ఎల్‌డీఎఫ్‌కు బీజేపీ లోపాయికారంగా సహకరిస్తోందని విమర్శించారు. "ఎల్‌డీఎఫ్‌కు ఒక అదృశ్యహస్తం సహాయం చేస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం నిజమైన వామపక్షంలా పరిపాలన చేయడం లేదు. దీన్ని అధికార సీపీఎం కార్యకర్తలు కూడా అంగీకరిస్తారు. వాస్తవానికి దేశవ్యాప్తంగా చూసుకుంటే బీజేపీ తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్? అని భావిస్తోంది. కేరళలో అయితే కాంగ్రెస్? నేతృత్వంలోని యూడీఎఫ్?ను ప్రధాన ప్రత్యర్థిగా చూస్తోంది. దీనికి నిదర్శనం ఏమిటంటే, ప్రధాని మోదీ ఇతర చోట్ల తన ప్రసంగాల్లో దేవుడు, దేవాలయాలు, మతం గురించి మాట్లాడతారు. కానీ కేరళలో సీపీఎం నాయకులతో సంబంధం ఉన్న శబరిమల బంగారం మాయమైన అంశంపై మాత్రం మాట్లాడరు. ఎందుకంటే కేరళ ముఖ్యమంత్రిని, సీపీఎంను రక్షించాలని ఆయన కోరుకుంటున్నారు. ఎల్?డీఎఫ్?ను కాపాడడం కోసం ఆయన కేరళలో దేవుడిని, హిందూత్వాన్ని, దేవాలయాలను మర్చిపోయారు."



**నన్ను టార్గెట్ చేశారు!**
ప్రతిపక్ష నేతల విషయంలో బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ ఇష్టారీతిన ఉపయోగించుకుంటున్నాయని రాహుల్ గాంధీ విమర్శించారు. "నేను వారిని విమర్శిస్తున్నాను కాబట్టి నా ప్రభుత్వ నివాసాన్ని, నా పార్లమెంట్ సభ్యత్వాన్ని లాగేసుకున్నారు. నాపై కేసులు పెట్టి, విచారణ చేశారు. కానీ కేరళ ముఖ్యమంత్రిని, ఆయన కుటుంబాన్ని మాత్రం తాకడం లేదు. ఆయనపై ఈడీ, సీబీఐ చర్యలు లేవు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. 'మేము ఇక్కడ ఒక పార్టనర్‌షిప్‌నకు (బీజేపీ, ఎల్‌డీఎఫ్) వ్యతిరేకంగా పోరాడుతున్నట్లు స్పష్టమవుతోంది. మణిపూర్‌లో మంటలు పెట్టినవారు, ఛత్తీస్‌గఢ్‌లో నర్సులపై దాడి చేసినవారు, మత ప్రాతిపదికను భారతదేశాన్ని విభజించి ద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేస్తున్నవారే ఆ భాగస్వాములు' అని రాహుల్ గాంధీ అన్నారు.

**సీఎం దేవుడేమీ కాదు!**
విజయన్ చిత్రంతో ఉన్న 'హూ ఎల్స్' (ఇంకెవ్వరు) అనే నినాదం ఉన్న ఎల్?డీఎఫ్? ప్రచార బోర్డులపై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు.? 'కేరళను పాలించడానికి ముఖ్యమంత్రి దేవుడు ఏమీ కాదు. రాష్ట్రంలో అపారమైన మేధస్సు, సామర్థ్యం ఉన్న మహిళలు, ప్రతిభావంతులు ఎందరో ఉన్నారు' అని పేర్కొన్నారు. హూ ఎల్స్? అనే నినాదం రాష్ట్ర ప్రజలను కించపరచడమేనని, అది అహంకారానికి పరాకాష్టగా అభివర్ణించారు. 'మేము పోరాడుతున్నది సరిగ్గా ఇలాంటి అహంకార పూరిత మనస్తత్వంతోనే. మోదీ, అమిత్? షా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మలది కూడా ఇదే మనస్తత్వం. తాము ప్రజలను పాలించడానికే ఇక్కడ ఉన్నామనే భావన వాళ్లది. అయితే తాము మాత్రమే పాలించగలమని చెప్పుకోవడానికి ఇది మహారాజుల కాలం కాదు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**బీజేపీతో సీపీఎం డీల్**
మరోవైపు, కేరళలో ఏప్రిల్ 9న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం సీపీఎం నేతృత్వంలోని కూటమితో బీజేపీ డీల్ కుదుర్చుకుందని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. 10 ఏళ్లపాటు అధికారంలో కొనసాగడం కోసం అధికార ఎల్‌డీఎఫ్ తన సిద్ధాంతాలు, జవాబుదారీతనం, బాధ్యతల విషయంలో పూర్తిగా రాజీపడిందని ఆమె విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర కేరళ జిల్లాలోని పెరవూర్?లో జరిగిన ఓ మీటింగ్?లో వయనాడ్ ఎంపీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## 1,000 ఫాస్ట్‌ట్యాగ్ బ్యాలెన్స్ గెలవండి

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):
కొత్త ఎక్స్‌ప్రెస్‌వేలు వస్తుండటంతో భారతదేశ రహదారి వ్యవస్థ నిరంతరం అభివృద్ధి చెందుతూనే ఉంది. అయితే జాతీయ రహదారులలో పరిశుభ్రమైన మరుగుదొడ్ల ఏర్పాటు ఒక సవాలుగా మారిపోయింది. ఈ సమస్యను పరిష్కరించడానికి రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనికి సంబంధించిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.
ట్వీట్‌లో వీశీ=ుఎ 'క్లీన్ టాయిలెట్ పిక్చర్ ఛాలెంజ్'ను ప్రకటించింది. టోల్ ప్లాజాల వద్ద అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్ల గురించి తెలియజేయమని ప్రయాణికులను కోరింది. ఒకవేళ వినియోగదారుడు అపరిశుభ్రమైన మరుగుదొడ్లను గమనిస్తే.. దాని ఫోటోను రాజమార్గయాత్ర యాప్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. ఇలా చేస్తే.. వారికి రూ. 1,000 ఫాస్ట్‌ట్యాగ్ క్రెడిట్ లభిస్తుంది. ప్రజా మౌలిక సదుపాయాల పర్యవేక్షణలో భాగంగా.. జాతీయ రహదారులపై పరిశుభ్రత ప్రమాణాలను మెరుగుపరచడమే ఈ చర్య ప్రధాన లక్ష్యం.

## పాకిస్థాన్ బెదిరింపులపైనా మోదీ స్పందించలేదు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి విరుచుకుపడ్డారు. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి హెచ్చరిస్తుంటే, మోదీ మౌనం వహించడం దారుణమన్నారు. బంగాల్ ఎన్నికల పర్యటనలో ఆయన ఆ విషయం గురించి ఎందుకు ప్రస్తావించలేదని మండిపడ్డారు. ఆయన బంగాల్‌లో జరిగే ఎన్నికలను పట్టించుకుంటారు కానీ, పాక్ బెదిరింపులకు పాల్పడినా ఒక్క మాట కూడా మాట్లాడరని దుయ్యబట్టారు. దాయాది దేశం బెదిరింపులకు మౌనం వహించినందుకు గానూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడియా జిల్లాలో జరిగిన ఎన్నికల సభలో మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన ప్రేలాపణలను బంగాల్‌లో సభలో ప్రధాని ఎందుకు ప్రస్తావించలేదు పాక్ కోల్‌కతాపై దాడి చేస్తామని చెప్పినప్పుడు, మేం కఠిన చర్యలు తీసుకుంటాం అని మోదీ ఎందుకు అనలేదు? దేశానికి వచ్చే ఏ బెదిరింపునైనా మనం ఎలాగైతే అంగీకరించమో, అలాగే కోల్‌కతాకు వచ్చే హెచ్చరికలను కూడా మేం చూస్తూ ఊరుకోం"

**మమతా బెనర్జీ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డ బీజేపీ**
మరోవైపు, బీజేపీని ఉద్దేశిస్తూ సీఎం మమత బెనర్జీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు పహల్గాం తరహా దాడికి బీజేపీ బ్లూప్రింట్ సిద్ధం చేసిందా అని మమత ప్రశ్నించారు. మోదీ మౌనం వెనుక ఏదైనా బ్లూప్రింట్ ఉందా? ఎన్నికల ముందు మరో పహల్గాం దాడి జరగబోతోందా అని ప్రశ్నించారు. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామంటే భారత పౌరులుగా తాము సహించమని మమత తెలిపారు. అయితే, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆమె ఇలాంటి బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తింది. పహల్గాం ఉగ్రదాడిని మమత బ్లూప్రింట్ అని పేర్కొనడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసింది.

**అసలేం జరిగింది**
భవిష్యత్తులో భారత్ ఏదైనా దాడులకు పాల్పడితే, కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని ఇటీవల పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. ప్రతిదాడులను ఆ ప్రాంతం వరకూ తీసుకెళ్తామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి, వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్లు నివేదికలు ఉన్నాయంటూ ఆయన ప్రేలాపణలు చేశారు. అయితే, వాటికి కచ్చితమైన ఆధారాలు ఆయన చూపలేదు. ఇది జరగడానికి ముందు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇందుకుగానూ ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత చేపట్టిన వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లను ఆయన ఉదహరించారు.

**బంగాల్ ఎన్నికల సమరం**
ఇదిలా ఉండగా, అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో బంగాల్?లో రాజకీయాలు రోజురోజుకీ మరింత హీటెక్కుతున్నాయి. ప్రధాన పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నాయి. ఈ క్రమంలో నదియా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మమతా కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే మధ్య రహస్య ఒప్పందం ఉందని మమతా విమర్శించారు. బంగాల్‌కు చెందిన అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తమిళనాడుకు ఎన్నికల పరిశీలకులుగా పంపించారని ఆరోపించారు. అయితే, ఎన్నికల వేళ ఇతర రాష్ట్రాల్లో కొంతమంది అధికారులను బదిలీ చేస్తే, బంగాల్‌లో మాత్రం దాదాపు 500 మంది అధికారులను బదిలీ చేశారని దుయ్యబట్టారు. ఈ చర్యల వల్ల రాష్ట్ర అభివృద్ధి పనులు దెబ్బతిన్నాయని వ్యాఖ్యానించారు. అలాగే, బంగాల్‌లో కీలక స్థానాల్లో తమ అనుకూల అధికారులను నియమించి స్వేచ్ఛగా వ్యవహరించేలా ప్రయత్నిస్తున్నారని బీజేపీ ఉద్దేశిస్తూ మమతా ఆరోపణలు చేశారు. మరోవైపు, ఏప్రిల్ 8న తాను భవానీపుర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మమతా ప్రకటించారు. అయితే, ఎన్నికల అనంతరం దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసే దిశగా పనిచేస్తానని మమత తెలిపారు. కాగా, 294 అసెంబ్లీ స్థానాలకు గానూ బంగాల్?లో ఏప్రిల్? 23, 29 రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మే 4న ఫలితాలు విడుదల కానున్నాయి.

## సోమవారంలోపే 60లక్షల క్లెయిమ్‌ల పరిష్కారం

బంగాల్ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ జాబితా నుంచి తొలగించిన సుమారు 60 లక్షల మంది క్లెయిమ్?లు, అభ్యంతరాలను సోమవారం లోపే పరిష్కరించనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర బలగాలను ఉపసంహరించేది లేదని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి, జస్టిస్ విపుల్? ఎం. పాంచోలిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం, కోల్‌కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాసిన లేఖను ఊటంకిస్తూ, సోమవారం మధ్యాహ్నం నాటికి దాదాపు 60 లక్షల కేసుల్లో 59.15 లక్షల క్లెయిమ్‌లను జ్యుడీషియల్ అధికారులు పరిష్కరించారని పేర్కొంది. "గతంలో జరిగిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని, బంగాల్ నుంచి కేంద్ర బలగాలను ప్రస్తుతానికి ఉపసంహరించుకోవడం జరగదు. ఒకవేళ రాష్ట్ర యంత్రాంగం విఫలమైతే, తరువాత ఏం చేయాలో మేం ఆలోచిస్తాం" అని సీజేఐ పేర్కొన్నారు. ఇటీవల జ్యుడీషియల్ అధికారులపై ఘెరావ్ చేసిన మాల్దా జిల్లాలో కూడా దాదాపు 8 లక్షల కేసులు పరిష్కారం అయ్యాయని సర్వోన్నత ధర్మాసనం గుర్తించింది. మరోవైపు ఈసీ తరపున హాజరైన సీనియర్ అడ్వొకేట్ డీఎస్ నాయుడు, మిగిలిన క్లెయిమ్‌లను ఈ రోజులోపే పూర్తి చేస్తామని, సోమవారం రాత్రికి అనుబంధ ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని కోర్టుకు తెలిపారు. అయితే పెండింగ్?లో ఉన్న డిజిటల్ సంతకాల అప్‌లోడింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఏప్రిల్ 7 వరకు గడువు కావాలని ఆయన అడగగా, అందుకు కోర్టు అనుమతించింది. మరోవైపు బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తరఫున హాజరైన సీనియర్ అడ్వొకేట్ శ్యామ్ దివాన్?, ఓటర్ల తొలగింపు సవాళ్లను విచారణ చేయడానికి ఏర్పాటు చేసిన 19 అప్పీలేట్ ట్రిబ్యునళ్లు ఇంకా పూర్తి స్థాయిలో పనిచేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు, ఈ ట్రిబ్యునళ్ల కోసం ఏకరీతి విధివిధానాలను రూపొందించడానికి ముగ్గురు మాజీ సీనియర్? న్యాయమూర్తులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని కోల్?కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఆదేశించింది. అంతేకాదు అప్పీళ్లను వేగంగా పరిష్కరించేందుకు వీలుగా ఏప్రిల్ 7 నాటికి మార్గదర్శకాలను ఖరారు చేయాలని ఆ కమిటీని కోరింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులకు గల కారణాలను పరిశీలించే అధికారం సదరు ట్రిబ్యునళ్లకు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలాగే ఆన్?లైన్?లో అప్లోడ్ చేయని డాక్యుమెంటరీ ఆధారాలను కూడా సమీక్షించే అధికారం దానికుంటుందని తేల్చిచెప్పింది. మరోవైపు రివిజన్ ప్రక్రియలో జ్యుడీషియల్ అధికారులకు ఎదురవుతున్న బెదిరింపులు, ఆటంకాలపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. భద్రత కల్పించడంలో రాష్ట్ర యంత్రాంగం విఫలమైతే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అంతేకాదు, ట్రిబ్యునళ్లు సమర్థవంతంగా, నిష్పక్షపాతంగా పనిచేసే వాతావరణాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం నొక్కి చెప్పింది. ఈ సందర్భంగా, 'ఎన్నికల కమిషన్ పాత్ర ఓటర్ల భాగస్వామ్యాన్ని విస్తరించడమే తప్ప, నియంత్రించడం కాదు' అని జస్టిస్ బాగ్చీ వ్యాఖ్యానించారు.

**మాల్దా ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు**

# సంపాదకీయం

## పోషకాహార లోపం... వ్యాధులకు మూలం

ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని యొక్క విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించ డానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార దినోత్సవం జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ), ఇతర సంబంధిత సంస్థల ప్రాయోజకత్వంలో జరుపుకునే ప్రపంచ ఆరోగ్య అవగాహన దినం.1948లో, ఔనూ మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించింది. 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించింది. ఔనూ స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్యానికి ప్రధాన ప్రాముఖ్యత ఉన్న అంశంపై ప్రపంచవ్యాప్త దృష్టిని ఆకర్షించేటట్లు ఈ సంస్థ చూస్తుంది. ప్రతి ఏటా 150 కంటే ఎక్కువ దేశాలలో ఆహార దినం పాటిస్తున్నారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రోజు ప్రపంచ ఆహార దినోత్సవం. ఈ సందర్భంగా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఈ ఆహార దినోత్సవం సందర్భంగా ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి.భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాత్రంత్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, లక్షల, కోట్ల పంచ వర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావటానికి ఉపయోగపడ్డాయి తప్ప, సగటు మనిషి ఆకలి తీర్చటంలో విఫలమయ్యాయి. దేశ స్థూల జాతీయాదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు, జాతులకు ఆహార భద్రత కల్పించటంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడి ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహా వృక్షాలై పాలకుల ప్రజాస్వామ్య వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమ్రగ విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు,జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.

# రాళ్ళకు జీవం పోసిన అసమాన శిల్పి గణపతి స్థపతి



శిలలపై శిల్పాలు చెక్కి నారు..మనవాళ్ళు సృష్టికే అందాలు తెచ్చినారు...1962లో విడుదలైన మంచి మనసులు చిత్రంలో, ఆచార్య ఆత్రేయ సాహిత్యం అందించిందిన, పాటకి కె.వి.మహదేవన్ అద్భుతమైన సంగీతం అందించిన, అమర గాయకుడు ఘంటసాల పాడిన పాట గుర్తుకు రాగానే విజయనగర సామ్రాజ్య శిల్పకళకు నెలవైన హంపిలో చిత్రీకరించిన చిత్రాలు కళ్లముందు సజీవంగా సాక్షాత్కా రిస్తాయి. అలాగే అమర శిల్పి జక్కన్న కళ్ళముందు కదలడం అత్యంత సహజం. ఆధునిక కాలంలో పలు దేవాలయాలు, అపురూప నిర్మాణాలు చూసినపుడు శిల్ప కళ కు ప్రతిరూపం అయిన గణపతి స్థపతి వెంటనే స్ఫురణకు రాక మానరు. ఉలి చప్పుళ్ల మధ్య ప్రపంచంలో కళ్లు తెరిచి, ఉలి చప్పుళ్లకే జీవితాన్ని అంకితం చేసి, ఉలి చప్పుళ్ల మధ్యే కళ్లుమూసిన వందలాది దేవుళ్లకు వేలాది ఆలయాలను నిర్మించిన, శిల్పీకరించిన గణపతి స్థపతి అసమాన శిల్పి. దేశం గర్వించదగ్గ శిల్పకళా నిపుణులు.గణపతి స్థపతి (26 ఏప్రిల్ 1931 – 7 ఏప్రిల్ 2017) ప్రముఖ స్థపతి, వాస్తు శిల్పి. పూర్తిపేరు సత్తయ్య ముత్తయ్య గణపతి.శ్రీశైలం దేవస్థాన పునరుద్ధరణ, భద్రాచలం రామాలయ మహామండప గోపురాల నిర్మాణంతో గణపతి స్థపతి పేరు తెర మీదకు వచ్చింది.దివంగత ప్రధాని ఇందిరా గాంధీ చేత బంగారు గొలుసు, 60 తులాల డాలర్‌ను బహూకరించప బడి, సత్కరింప బడిన గొప్పతనం ఆయనది. తిరుమలలో వసంతరాయ మంటపాన్ని పునర్నిర్మించి, ఆస్థాన స్థపతి పదవిని దక్కించుకొన్న ప్రతిభ ఆయనది.నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కోరిక మేరకు హైదరాబాద్‌లో హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్‌పై 58 అడుగుల ఎత్తు, 350 టన్నుల బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్ఠింప చేసిన ఘనత ఆయనది.1931, ఏప్రిల్ 26న ముత్తు స్థపతి, గౌరీ అమ్మన్ లకు సంతానంగా జన్మించిన గణపతి, ఆరేళ్ల చిరుత ప్రాయంలోనే ఉలిని చేతబట్టి అలవోకగా చెక్కడం అభ్యాసం చేశారు. సాంప్రదాయ ఆలయ, వాస్తు, శిల్ప శాస్త్రాలను, కుటుంబ పెద్దల దగ్గర 17 సంవత్సరాల పాటు శిక్షణ పొందారు. శిల్పాలు చెక్కడం లోనూ, ఆలయాలను నిర్మించటం లోనూ కొత్త ఒరవడిని సృష్టించి, ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తున్న గణపతి తమిళనాడు వదిలి, తెలుగునాట కాలు మోపారు. శ్రీశైలం దేవస్థాన పునరుద్ధరణ, భద్రాచలం రామాలయ మహామండప గోపురాల నిర్మాణంతో పేరు తెచ్చుకొన్న గణపతి స్థపతి నైపుణ్యం గురించి, విన్న నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ, బద్రీనాథ్ దేవాలయ మహామండప పని అప్పగించారు. మండప భాగాలను హైదరాబాద్‌లో తీర్చిదిద్ది, బద్రీనాథ్‌కు తరలించి నిర్మించిన తీరుకు అచ్చెరువొందిన ఆమె, ఒక బంగారు గొలుసు, 60 తులాల డాలర్‌ను బహూకరించి సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానాల పిలుపునందుకొని, తిరుమలలో వసంతరాయ మంటపాన్ని పునర్నిర్మించి, ఆస్థాన స్థపతి పదవిని దక్కించుకొన్నారు.దేవాదాయ, ధర్మాదాయ శాఖలో స్థపతిగా చేరిన గణపతి స్థపతి, ఉమ్మడి రాష్ట్రంలో వందల, వేల ఆలయాలను నిర్మించి, ప్రధాన స్థపతిగా ఎదిగారు. తరతరాల ప్రాచీన వాస్తుశిల్ప సంప్రదాయం, నిరంతరం కొనసాగాలన్న తపనతో, తన ఆధ్వర్యంలో దేవాదాయ శాఖలో ఒక శిల్ప కళాశాలను స్థాపించి, కొన్ని వందల మంది శిల్పుల్ని తయారుచేసి, కొరతను తీర్చారు.రాష్ట్ర వ్యాప్తంగా, శిథిలాల యాలను పదిలం చేస్తూ, లేనిచోట కొత్త వాటిని కడుతూ తలమునకలై ఉన్న గణపతి స్థపతికి శ్రీశైలం జలాశయ నీటి ముంపు దేవాలయాల తరలింపు ఒక సవాలుగా మారింది. కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాల్లోని 102 గ్రామాల్లో ముంపునకు గురైన దాదాపు 108 దేవాలయాలను ఊడదీసి ఎగువన1978--89 మధ్య చారిత్రక కార్యక్రమం చేపట్టి, పునర్నిర్మించిన ఘనతను దక్కించుకొన్నారు. వాస్తు, శిల్ప విద్యను అందుబాటు లోకి తేవడానికి పూనుకుని, తమిళ, సంస్కృత భాషల్లోనున్న వాస్తు, శిల్ప, ఆగమ శాస్త్రాలను తెలుగులోకి అనువదించే కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారు. పెదపాటి నాగేశ్వరరావు సహకారంతో రూపధ్యాన రత్నావళి, కాశ్యప శిల్ప శాస్త్రాలను వెలువరిం చారు. నిరంతర అధ్యయనంతో పాటు, పరిశోధనలపై దృష్టి సారించిన గణపతి స్థపతి, తెలుగు విశ్వవిద్యాలయం, సచివా లయం భవనాల్లో ఆధునికతకు, సాంప్రదాయ వాస్తును జోడిం చి, కొత్త ఒరవడిని సృష్టించారు.ఒకసారి అమెరికా వెళ్లిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు, న్యూయార్క్‌లో గణపతి స్థపతి తారస పడిన సందర్భంలో, లిబర్టీ స్టాట్యూ లాంటి పెద్ద విగ్రహాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పే ప్రయత్నం చేయాలి అన్న ఎన్టీఆర్ కోరికను సాకారం చేసి, హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్‌పై 58 అడుగుల ఎత్తు, 350 టన్నుల బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆ విగ్రహం కోసం యాదగిరి గుట్టకు సమీపంలోని రాయగిరి నుంచి 100 అడుగుల రాయిని, 100 చక్రాల వాహనంపై హైదరాబాద్‌కు తరలించి, గణపతి స్థపతి ప్రపంచ ఖ్యాతిని సంపాదించారు. హైదరాబాద్‌లో బిర్లా మందిర్ రూప శిల్పి ఆయనే. సింహాచలం, కాళేశ్వరం, వేములవాడ లాంటి అనేక ప్రాంతాల్లో పలు ఆలయాలకు కొత్త సొగసులు అద్దారు. శ్రీశైలం, మహానంది ఆలయ గోపురాలను చోళ, విజయనగర శిల్పకళారీతుల కలయికతో నిర్మింప చేశారు. విదేశాల్లో సైతం ఆలయాలను నిర్మించి, తెలుగు శిల్పుల కీర్తిని దశదిశలా విస్తరింప చేయటలో భాగంగా, పిట్స్‌బర్గ్‌లోని బాలాజీ దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం అమెరికా తిరుపతిగా ప్రసిద్ధి చెంది, రోజూ వేల మంది భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. గణపతి స్థపతి శిల్పకళా చాతుర్యాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం, 1990లో అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ ద్వారా గౌరవించింది. ఆయన ప్రతిభకు గుర్తింపుగా, శిల్పకళానిధి, కళైమామణి, శిల్పకళా రత్న వంటి బిరుదులెన్నో వరించాయి. వందలాది దేవుళ్లకు వేలాది ఆలయాలను నిర్మించిన గణపతి స్థపతి కంచి కామకోటి పీఠ పరంపరలోని 68వ పీఠాపతులైన శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామికి పరమ భక్తులు. శంకరాచార్య ఆకాంక్ష మేరకు, కంచి సమీపంలో నున్న ఒరుక్కై గ్రామంలో తన అద్భుత శిల్పకల్పనా చాతుర్యంతో మలచిన 100 స్తంభాలతో నిర్మించిన మణి మంటప నిర్మాణం, తన చిరకాల వాంఛగా తరచూ పేర్కొనేవారు గణపతి స్థపతి. శంకరాచార్య ప్రమాచార్య శు భాశీస్సులతో అక్కడే శంకర శిల్పశాలను స్థాపించి, వాస్తు, శిల్ప, ఆగమ శాస్త్రాల్లో విద్యార్థులకు శిక్షణనిస్తూ గణపతి స్థపతి, ఏప్రిల్ 7న, ఈ పార్థివ దేహాన్ని వదిలి వెళ్లారు. ఆ మహాశిల్పి ఈ నేలను వదిలినా, ఆయన సృష్టించిన అపురూప, అపూర్వ శిల్పాలు, నిర్మించిన ఆలయాలు, ఆయన శిల్పకళా ప్రతిబింబాలై కళ్లముందు సజీవంగా కదలాడుతూనే ఉన్నాయి.

# జ్యోతిర్లింగం, శక్తి పీఠం దివ్యక్షేత్రం శ్రీశైలం



తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఒకే గిరి శృంగం మీద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. సంకల్ప, పూజా సందర్భాలలో శ్రీశైలానికి ఏ దిగ్భాగంలో ఉన్నామో భగవంతునికి తెలియ చేసుకునే సాంప్రదాయాన్ని బట్టి క్షేత్ర ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది.
పురాణాల్లో వర్ణితమైన ఎనిమిది శృంగాలతో, నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలతో, చంద్ర, సూర్య కుండాది పుష్కరిణులతో, లతలు, వృక్ష సంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు కలిగి శ్రీశైల మల్లన్న దేవుని సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభి వందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వ నింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీ నది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసా ల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్య కశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారు తున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు. స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరి స్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు గురుచరిత్ర చెబుతోంది. నృసింహ సరస్వతి స్వామి ఇప్పటికీ కదళీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తాత్రేయ భక్తులు విశ్వసిస్తారు.శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణు కుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తు సంపదలు సమర్పించారు.శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీన మైనవి. మొదటిదైన ఘంటామఠం – శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు మీదుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది. ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178–1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ప్రతీ సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శు క్రవారాలలో (ఏరోజు ముందుగా వస్తే ఆ రోజు) కుంభోత్సవం జరుగుతుంది. శ్రీ భ్రమరాంబా అమ్మవారికి సాత్విక బలి సమర్పించేందుకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. భారీగా గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నరాశి మొదలైనవి అమ్మవారికి బలిగా సమర్పించడం ఈ ఉత్సవ సంప్రదాయం. ప్రసిద్ధమైన ఈ ఉత్సవాలలో అమ్మవారికి జరిగే కుంభోత్సవంను శ్రీశైలములో నివసించే స్థానికులందరూ ఈ ఉత్సవాన్ని తమ ఊరిపండుగ (క్షేత్ర పండుగ) అని భావిస్తారు. ఆ రోజు దాదాపుగా స్థానికులందరూ అమ్మవారిని విధిగా దర్శించుకుంటారు. ఉత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయమంతా పలురకాల పుష్పాలతో, నిమ్మకాయదండలతో, వేపమండలతో అలకరించ బడుతుంది.కుంభోత్సవం నాడు ముందుగా అమ్మవారికి ప్రాత: కాలపూజలు, అర్చకస్వాములు నవావరణ పూజ, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామ, అష్టోత్తర పూజలు, జప పారాయణలను ఏకాంతములో నిర్వహిస్తారు. అర్చకులు తప్ప ఇతరులెవరూ ఈ పూజలను వీక్షించే అవకా శం ఉండదు. కుంభోత్సవం కారణంగా ఆ రోజు తెల్లవారు జామునుండే అమ్మవారి ఆలయ తలుపులు మూసివేయబడి ఉంటాయి. సాయంకాలం సూర్యాస్తమయం అయిన తరువా తనే అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. చెంచు లుగా పిలువబడే ఇక్కడి స్థానిక గిరిజనులు భ్రమరాంబాదేవిని తమ ఆడపడుచుగా, స్వామి వారిని తమ అల్లునిగా భావిస్తా రు. అందుకే చెంచులు కుంభోత్సవం తమ ఇంటి పండుగా భావించి, ఆనందోత్సవాలతో ఈ ఉత్సవంలో పాల్గొంటారు. పెద్దసంఖ్యలో గుమ్మడి కాయలు, కొబ్బరి కాయలు, నిమ్మ కాయలు అన్నపు రాశులను శక్తి స్వరూపిణియైన భ్రమరాంబ దేవికి స్వాతికమైన పద్ధతిలో బలిని సమర్పించడమే ఈ ఉత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం. అమ్మవారికి కుంభోత్సవం జరుగుతుంటే మరోవైపు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, సర్వదర్శనం నివేదనలు మొదలైనవన్నీ యథావిధిగా జరుప బడతాయి. ఆరోజు స్వామి వారికి ప్రదోషకాల పూజలయ్యాక, పెరుగు కలిపిన అన్నాభిషేకంతో స్వామి వారి మూల మూర్తిని పూర్తిగా కప్పి వేస్తారు. అనంతరం అమ్మవారికి ఉత్తర పూజలు చేసి 9 రకాల పిండివంటలను నివేదించడంతో ఈ ఉత్సవం ముగుస్తుంది.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆహార భద్రత అవగాహన

**ఆహార భద్రత అధికారి శరత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో ఆహార భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించబడినట్లు జిల్లా ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి నుండి కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించగా సుమారు 75 మంది పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా సురక్షిత ఆహారం వినియోగం, పరిశుభ్రత ప్రమాణాల ప్రాముఖ్యత, నాణ్యమైన ఆహార పదార్థాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఎక్స్‌పో నిర్వహించి, ఆహార భద్రతా నియమాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు, అందుబాటులో ఉన్న సేవలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి హాజరైన వారికి అధికారులు ప్రత్యక్షంగా వివరణలు అందిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. నమోదు మేళా నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల నమోదు చేపట్టి, ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై మార్గదర్శకాలు అందించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల వంట కార్మికులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించి, పోషకాహారం తయారీ, పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార భద్రతా నియమాలపై సమగ్ర అవగాహన కల్పించారు.అనంతరం రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు.

# నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):



ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు:**
కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన ఉమామహేశ్వరి 54 శాతం వికలాంగతతో పెన్షన్ పొందుతూ ఉండగా, గత కొన్ని నెలలుగా పెన్షన్ నిలిచిపోయినట్లు తెలిపారు. వికలాంగుల సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పునరుద్ధరణ కాలేదని పేర్కొన్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని తెలియజేస్తూ పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం డీఆర్‌డీఓకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బానోతు తోలచంద్ తనకు కంపార్ట్‌మెంట్ నెం. 17లో 5.19 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా బుక్ ఇప్పటివరకు అందలేదని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా అటవీ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. సుజాతనగర్‌కు చెందిన నునావత్ కుమార్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని నాలుగు నెలలు గడిచినా మంజూరు కాలేదని, కుటుంబ పోషణ కష్టంగా మారిందని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం జిల్లా పౌర సరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పది గ్రామాల ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ వైద్యశాల లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా రాత్రివేళ వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ,గ్రామంలో వైద్యశాల ఏర్పాటు చేయాలని కోరగా, ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన ఎల్లబోయిన రాణి పీజీ వరకు చదివి నిరుద్యోగిగా ఉన్నానని, ఔట్‌సోర్సింగ్‌లో ఉపాధి కల్పించాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాలలో మెనూ ప్రకారం ఆహారం అందించడం జరగడం లేదని గుర్తించినట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, పాఠశాలలు మరియు వసతి గృహాల పర్యవేక్షణ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేపట్టాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వారంలోపల జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉన్న లోపాలను గుర్తించి సరిచేయాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అలాగే ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారులు హాజరు కాకపోవడంపై గల కారణాలు ఆరా తీసి, ఇకపై తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుని స్పందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి

హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):



దామెర మండలం ల్యాదెల్లలోని పరకాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు శిక్షణ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లలో మహిళలకు స్వయం ఉపాధి అందించే వివిధ శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై డిఆర్డిఏ, వి –హబ్ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. కాగా అంతకుముందు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని డి ఆర్ డి ఏ అధికారులు, వీ హబ్ ప్రతినిధులు కలిశారు. మినీ కాన్ఫరెన్స్లో త్వరలో ప్రారంభించనున్న శిక్షణ కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో మహిళలకు త్వరలో ప్రారంభించనున్న ఫుడ్ ప్రాసెసింగ్, సారీ రోలింగ్ యూనిట్లకు శిక్షణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ డిఆర్డిఏ, వీహబ్ ఆధ్వర్యంలో మహిళా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కు సంబంధించి ఎఫ్ఎస్ఎస్ఏఐ పత్రాలను తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మేన శ్రీను, అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు, డీపీఎం రాజేంద్రప్రసాద్, వి – హబ్ సంస్థ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్ డైరెక్టర్ జాయేద్ అక్తర్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహ సజ్జా, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పై పోరాటం

**కరీంనగర్ :** డంపింగ్ యార్డ్ ఏర్పాటు అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. హుజురాబాద్ పట్టణంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. జేఏసీ (ఏంఅ) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి బుధవారం ఉదయం 10 గంటల వరకు 24 గంటల పాటు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల వచ్చే ముప్పు కరోనా వైరస్ కంటే ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పోరాటం ఏ ఒక్కరి కోసమో కాదని, మన ప్రాంత ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు తరాల మనుగడ కోసం చేస్తున్న పోరాటమని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి అక్క, చెల్లి, అన్న, తమ్ముడు, వృద్ధులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ దీక్షను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వ్యాపారులు, రైతులు, కూలీలు మరియు అన్ని కుల సంఘాలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.హుజురాబాద్ పట్టణం లో రేపు డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఏంఅ ఆధ్వర్యంలో 7/03/26/ ఉదయం 10గంటల నుండి 8/03/26 ఉదయం 10గంటల వరకు 24 గంటల నిరాహార దీక్ష చేయబోతున్నాను. నిరసన కార్యక్రమం అత్యంత శాంతియుతంగా జరగాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎమ్మెల్యేని కలిసి వినతి అందజేసిన గ్రామ ప్రతినిధులు



మణుగూరు, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):

అల్లపల్లి మండలం పాతూరు గ్రామపంచాయతీకి చెందిన ప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గొగ్గెల సుజాత, గొగ్గెల నందిని మరియు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిరాలి అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర





హనుమకొండ, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):

గణపురం మండలం, చెల్పూర్ గ్రామ వాస్తవ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొట్టేముక్కుల కేశవ్ రావు మాతృమూర్తి కీ.శే తిరుపతమ్మ సోమవారం పరమపదించిగా హన్మకొండలోని వారి నివాసంలో ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులార్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసి, తిరుపతమ్మ అంతిమ యాత్రలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను హెచ్చరించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 80 దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం సంబంధిత శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. కాటారం సబ్ కలెక్టర్, డిపిఓ, డిఆర్డీఓ, పీఆర్ ఈఈ, మున్సిపాలిటీ, ఆర్డిఓ, విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వచ్చే వారం లోగా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో సరైన ప్రగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, వాటి పరిష్కారంలో జాప్యం జరిగితే యంత్రాంగంపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని తెలిపారు. అందువల్ల ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల సురక్షిత భద్రత నిల్వ కోసం గోదాంల ఏర్పాటు

**ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):



రాష్ట్రంలో ఈవీఎంల భద్రతను మరింత బలోపేతం చేయడానికి నూతన గోడౌన్ నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హనుమకొండ సుబేదారి ప్రాంతంలోని రెడ్ క్రాస్ సమీపంలో ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాలను భద్రపరిచేందుకు నిర్మించిన నూతన గోడౌన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఈవీఎంలు, వీవీప్యాట్‌ల నిల్వ గదులను పరిశీలించారు. భవన ప్రాంగణంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. తదనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఈ గోడౌన్ నిర్మాణం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఈవీఎంలను సురక్షితంగా నిల్వ చేయడం మరియు అన్ని భద్రతా ప్రమాణాలను పాటించడం అని తెలిపారు. ఈ గోడౌన్‌లో 24 గంటలపాటు భద్రతా ఏర్పాట్లు ఉంటాయని, పోలీస్ బందోబస్తు, సీసీటీవీ పర్యవేక్షణ వంటి అన్ని చర్యలు అమల్లో ఉంటాయని చెప్పారు. గోడౌన్‌ను ఓపెన్ చేసే ప్రతి సందర్భంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. త్వరలో రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహించబడుతుందని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్ల వివరాలను సరిచూసి వారి స్థానం గుర్తించడం జరుగుతుందని వివరించారు. ఈ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని పేర్కొన్నారు. ప్రతి పార్టీ తమ తరఫున బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని సూచించారు. స్థానికంగా ఉండే, పోలింగ్ బూత్ పరిధిలోని వ్యక్తులే కావాలని తెలిపారు. వారికి అవసరమైన గుర్తింపు కార్డులను పార్టీలు అందించాలన్నారు. ఏవైనా సమస్యలు గమనించిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, గోడౌన్‌లో సీసీటీవీ, ఫైర్ ప్రొటెక్షన్ వంటి అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షిఫ్టింగ్‌కు ముందు అన్ని రాజకీయ పార్టీలకు సమాచారం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూముల నుండి పటిష్ట భద్రత మధ్య రేపటినుంచి ఈవీఎంలను కొత్త గోడౌన్‌కు తరలించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులు విచ్చేసి పరిశీలించాలని కోరారు. ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికలకు సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉన్నా నేరుగా తెలియజేస్తున్నారని, అన్ని పార్టీల నుంచి మంచి సహకారం లభిస్తున్నదని పేర్కొన్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, బీహార్ అదనపు సీఈవో ప్రశాంత్ కుమార్ లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు జిల్లా కలెక్టర్ ఎన్. రవి, ఆర్, బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత

**అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (286) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, అదే విధంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఇందులో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి. గిన్నిగడ్డ, జనగామ ప్రాంతానికిచెందిన దైదా స్వప్న నేను చాలా నిరుపేద కుటుంబశీ, నా భర్త మరణించినారు, నేను పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు పురాతన ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నది కావున నాకు ఇందిరమ్మ పథకం క్రింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేయలేనిది. గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ, లింగాల గణపురం మండలం, జనగామ జిల్లా గ్రామ రైతులు ఈ సీజన్లో కూడా గ్రూపు కళ్లెం ద్వారానే గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించగా, ఆ గ్రామంలో పిఎసిఎస్ కళ్లెం వారి ద్వారా అనుమతినిచ్చి కొనుగోలు కేంద్రం ప్రారంభించగలరని కోరుతూ దరఖాస్తు సమర్పించారు, జీడికల్ గ్రామం లింగాల గణపురం మండలం జనగామ జిల్లా న్యూ వాసి కొండ బోయిన శోభ భర్త దశరథ ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నాను నాకు, ఏలాంటి భూములు లేవు ప్రస్తుతం నేను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాను, కావున దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ విన్నవించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోన్ , ఆర్డీఓ (స్టేషన్ఘన్పూర్) వెంకన్న, డీఆర్డీఓ వసంత, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారం తీసుకోండి: ఆరోగ్యాన్ని కాపాడుకోండి

**ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):



నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవనం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుంచి హెడ్ పోస్టాఫీస్ సర్కిల్ వరకు 'ఈట్ రైట్ వాక్' (ఆహార భద్రతపై ప్రత్యేక దినం) వాక్థాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ దైనందిన ఆహారంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కల్తీ ఆహారం మరియు జంక్ ఫుడ్ వినియోగం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, యువత జంక్ ఫుడ్‌కు అలవాటు పడటం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు ఆరోగ్యకరమైన, శుద్ధమైన ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈట్ రైట్ -- ఫైట్ డిసీజ్", "ఈరోజు సరైన ఆహారం -- ఆరోగ్య భవిష్యత్తు" వంటి నినాదాలతో ప్లేకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం హెడ్ పోస్టాఫీస్ వద్ద మానవహారం నిర్వహించి, కల్తీలేని ఆహారం తీసుకుంటూ ఆరోగ్య సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా ఆరోగ్య సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈ రోజు నుంచి వారం రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన ఫిర్యాదులు లేదా సూచనల కోసం కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424, 9885820544 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, మౌనిక, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, జిల్లా అధికారులు,డివై ఎస్ ఓ అనిల్ కుమార్ ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తోట పూర్ణచందర్, ఆశా వర్కర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్





వరంగల్ జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.
ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 150 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు చెందినవి 58, జీడబ్ల్యూఎంసీ (+ఔవీజ)కి చెందినవి 27, ఇతర శాఖలకు సంబంధించినవి 65 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.
రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో వినూత్నంగా, దరఖాస్తుదారుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు జూమ్ వీడియో కాల్ ద్వారా సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమన్వయం చేసి, దరఖాస్తుదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టారు.
అదేవిధంగా, వృద్ధులకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తుదారులకు సహాయార్థం, రిటైర్డ్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి, వారి సమస్యలను తెలుసుకుని లిఖితపూర్వకంగా దరఖాస్తులు తయారు చేసి అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి ఆలస్యమవడంతో, దరఖాస్తుదారులకు అరటిపండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. దీనిపై దరఖాస్తుదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై.వి. గణేష్, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఎంహెచ్ఓ డా. సాంబశివరావు, డీపీఓ కల్పన, విద్యాశాఖ అధికారులు, తదితర జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## భూ సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను రైతులను సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో భూ సేకరణ ప్రక్రియపై రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్ మరియు మెగా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుకు భూములు అవసరమైన గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణకు ముందస్తుగా షెడ్యూల్ రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభల్లో రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భూ సేకరణను దశలవారీగా అమలు చేయాలని, ప్రాధాన్యత క్రమంలో సంబంధిత ప్రాంతాల్లో భూములను సేకరించాలని సూచించారు. ప్రాజెక్టుకు అనుబంధంగా ఉన్న కాలువలు మరియు ఇతర అవసరాల కోసం భూములు సేకరించబడుతున్నట్లు ఆయన తెలిపారు. సాగు మరియు త్రాగునీటి అవసరాలను తీర్చడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్డీసి రమేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమకుమారి, ఇరిగేషన్, రెవెన్యూ, మెగా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆహార భద్రతలో రాజీ పడొద్దు

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి**

ములుగు జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):




ప్రజలందరూ ఆహార భద్రత నాణ్యత విషయంలో రాజీ పడవద్దని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే పై జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ఆహార భద్రత విషయంలో రాజీ పడకూడదని నాణ్యమైన ఆహారం ద్వారానే మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఆహార ముడి పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా గడువు తేదీ ప్యాకింగ్ తయారీ తేదీ క్షుణ్ణంగా పరిశీలించాలని గడువు తీరిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని సూచించారు. పాఠశాలలో, వసతి గృహాలలో విద్యార్థులకు అందించే భోజనం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని వంట చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ స్వీట్ హౌస్ నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ వేణుగోపాలరావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ జోనల్ ఆఫీసర్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి జనార్ధన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరివాణి, ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60**

**ప్రజావాణి కార్యక్రమానికి 32**

**జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర**



ఏటూరు నాగారం, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):

గిరివాణి, ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60, ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఏ పి ఓ వసంత రావు, ఆర్డీఓ వెంకటేష్, డి డి జనార్దన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ఐటిడిఏ ఎస్ ఓ, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో దారుణం

**వరంగల్ :** భూపాలపల్లి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. తండ్రి వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడనే ఆగ్రహంతో కన్న కొడుకులే అతడిని హతమార్చారు. జిల్లాలోని రేపాక గ్రామానికి చెందిన కుర్రే చేరాలు (55) ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం ఉదయం ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది.చేరాలుకు భార్య, కవల కుమారులు రామ్, లక్ష్మణ్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సుమారు 25 ఏళ్ల క్రితం చేరాలు తన గ్రామానికే చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయంపై కుటుంబంలో గొడవలు జరగడంతో, పదేళ్ల క్రితం ఆయన తన కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు వలస వెళ్లాడు.

# ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**జిల్లాలో (204) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**రబీ 25-26 సీజన్లో రైతులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు**

**సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):**



ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో (204) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, మిల్లర్లు, కాంట్రాక్టర్లతో రబీ 25-26 సీజన్ ధాన్యం కొనుగోళ్ల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్లో సుమారు 2 లక్షల 60 వేల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం అన్ని విభాగాలు డిఆర్డిఏ, ఐకెపి, సహకార, వ్యవసాయ, రెవెన్యూ పోలీస్, మెప్మా, గిరిజన కార్పొరేషన్ అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో కొనుగోళ్లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వచ్చే వారం నుండి జిల్లాలో కొనుగోలను ప్రారంభించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్, టాయిలెట్, చైర్స్, వైద్య శిబిరాలు, కల్పించడం జరుగుతుందని, జిల్లాలో డిమాండ్కు అనుగుణంగా గన్ని సంచులు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఐకెపి (52), ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ (143), గిరిజన కార్పొరేషన్ కోపరేటివ్ సంస్థ (8), మెప్మా (1), మొత్తం (204), కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సీఎంఆర్ డెలివరీ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, మార్కెటింగ్ డిఎం వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఏడిఏ మురళి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మెప్మా ప్రాజెక్ట్ అధికారినీ విజయ, అన్ని విభాగాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జెకె -5 ఓసీ కొనసాగించి నిర్వాసితులకు న్యాయం చేయాలి

**జాయింట్ కలెక్టర్ ను కలిసిన సర్పంచ్‌లు, అఖిలపక్ష కమిటీ సభ్యులు**

**పూర్తిస్థాయిలో న్యాయం జరిగినాడే ఖాళీ చేస్తాం**



**కొత్తగూడెం సింగరేణి :** ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి ఇల్లందు ఏరియాలో గల జెకె -5 ఉపరితల బొగ్గుగనిని కొనసాగింప చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని ఆ ప్రాంత నిర్వాసితులు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీన్ వెన్స్ డే లో విజయలక్ష్మి నగర్ తిలక్ నగర్ సర్పంచులు వినతి పత్రాన్ని అందజేశారు. పూర్తిస్థాయిలో న్యాయం జరిగిన నాడే ఆ స్థలాలను ఖాళీ సర్పంచులు చాందవ రమేష్ బాబు, ధనసరి స్రవంతి, ఆధ్వర్యంలో 21 అఖిలపక్ష కమిటీ నాయకులు జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ ని కలిసి కోరారు. కాగా తమ ముత్తాతలు, తాతలు , తండ్రులు సింగరేణి కి సేవలందించి రిటైర్అయి ఇక్కడే నివాసం ఉంటున్న మమ్మల్ని తక్షణమే ఖాళీ చేయాలని అధికారుల ఆదేశాలు ఇవ్వడం సరైంది కాదని ఆ వినతిపత్రం పేర్కొన్నారు. అంతేగాక ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా వెంటనే ఖాళీ చేయాలని సింగరేణి యాజమాన్యం తమపై ఒత్తిడి తీసుకొచ్చి భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా తక్షణమే ఈ సమస్యపై స్పందించి తమకు న్యాయం చేయాలని వారు జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ ని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు, అఖిలపక్ష కమిటీ నాయకులు ఓసీ విషయం పై జాయింట్ కలెక్టర్ కు వివరిస్తూ దాదాపు 130 ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నామని పేర్కొన్నారు. అయితే ఇక్కడున్న ప్రజలందరూ మాజీ కార్మికుల కుటుంబ సభ్యులేనని, ఆనాడు సింగరేణి కి సేవలు అందించి,ఎటు వెళ్లలేని పరిస్థితిలో ఇక్కడే నివాసముండిపోయామని ఆ వినతిపత్రంలో వివరించారు. దాదాపు 20, 30 సంవత్సరాల నుండి ఈ ప్రాంతాలను సింగరేణి ఎలాంటి అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యానికి గురి చేసిందని, ప్రాజెక్టు కోసమని మా స్థలం మాకు కావాలని దౌర్జన్యానికి పాల్పడుతుందని వాపోయారు. జెకె 5 ఓ సి కొనసాగింపులో భాగంగా 21 ఫిట్ ఏరియా నిర్వాసిత ప్రాంతాలైన విజయలక్ష్మి నగర్,ఇతర ప్రాంత ప్రజలను ఉన్నపలంగా ఖాళీ చేయాలని ఎలాంటి నోటీసులు లేకుండా తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఎలాంటి సమాచారం లేకుండా ఖాళీ చేయమని సింగరేణి అధికారులు ఇంటింటికి తిరుగుతూ చెబుతున్నారని తెలిపారు. దీనికి సంబంధించి గతంలోని చట్ట ప్రకారం మాకు రావలిసినవి ఇవ్వాలి అని అఖిలపక్షం చేపిందని వివరించారు. అంతేగాక నిర్వాసితులకు రావాల్సిన నష్టపరిహారాన్ని ఇచ్చిన తర్వాతనే ఖాళీ చేస్తామని స్పష్టంగా సింగరేణి యాజమాన్యానికి తెలియజేయడం జరిగిందని కలెక్టర్కు అందించిన వినతిపత్రంలోపేర్కొన్నారు.సింగరేణి అధికారులు అఖిలపక్ష కమిటీ వద్దకు వచ్చి సహకరించాలని కోరినప్పటికీ మేము ప్రాజెక్టు స్వాగతిస్తూనే ప్రజలకు న్యాయం చేయాలని ప్రార్థించామని తెలిపారు. అంతేగాక గతంలో చెప్పిన కొన్ని డిమాండ్లను వారు అంగీకరించి మా సహకారంతో సర్వే మొత్తం పూర్తి చేసుకొని ఈరోజు ఆ మాటలను తుంగలో తొక్కి వెంటనే ఖాళీ చేయాలని హుకుం జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమ న్యాయమైన డిమాండ్లు ఇలా ఉన్నాయి. జెకె 5 ఓసీ లో ఏదైతే నిర్వాసితులకు ఇచ్చిన విధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని జెకె 5 ఉపరితలం గని కొనసాగింపులో నిర్వాసితులకు ఉన్న ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అంతేగాక నిర్వాసిత కుటుంబంలోని ప్రతి వ్యక్తికి న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇచ్చిన విధంగా అన్ని సదుపాయాలని సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేయాలన్నారు. నూతన ఇల్లు కట్టే వరకు నిర్వహస్థితులకు అకామిడేషన్ ఇప్పించాలన్నారు. రెండు గ్రామ గ్రామపంచాయతీలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని కోరారు. గ్రామపంచాయతీలో నివాసం ఉంటున్న సొంతిల్లు కట్టుకున్న ప్రజలకు రెవెన్యూ కు అప్పగించి పట్టాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి కోటర్స్ ను నివాసముంటున్న ప్రజలకు అప్పజెప్పి అదే విధంగా సింగరేణి కరెంటు తీసి ప్రభుత్వ కరెంటు ఇచ్చే విధంగా సహకారం అందించాలని జాయింట్ కలెక్టర్ కి వివరించారు. దీంతో జాయింట్ కలెక్టర్ పూర్తి వివరాలతో రావాలని సింగరేణి అధికారులకు లెటర్ పంపిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తాండ్ర నాగరాజు, ఎట్టి హరికృష్ణ, వడ్రల శ్రీను, క్లింట్ రోచ్, తేజవత్ లాలు,సదారం చిన్నారి, ధనసరి రాజు, బానోత్ హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎం సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి



**భద్రాద్రి :** సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను జిల్లాలో అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఇళ్ల పైభాగంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని, స్వయం విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు.సోలార్ విద్యుత్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు దోహదపడటంతో పాటు కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు . అదనంగా, వినియోగించని విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి తిరిగి ఆదాయం పొందే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుందని తెలిపారు.దేశవ్యాప్తంగా ఒక కోటి కుటుంబాలకు ప్రతి నెల 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ఈ పథకం లక్ష్యమని వెల్లడించారుసబ్సిడీ వివరాలను తెలియజేస్తూ, 2 కిలోవాట్ వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.30,000, 3 కిలోవాట్ మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యంపై అదనంగా రూ.18,000 సబ్సిడీ అందించబడుతుందని తెలిపారు.పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, విద్యుత్ బిల్, బ్యాంక్ పాస్‌బుక్, ఫోటో అవసరమని తెలిపారు. అర్హులైన వినియోగదారులు అధికారిక వెబ్‌సైట్ జూఎబబీతీఎజీణష్ట్రజీతీ.ఐనీల.తిని లో నమోదు చేసుకుని రాష్ట్రం, విద్యుత్ పంపిణీ సంస్థ, కస్టమర్ నంబర్ తదితర వివరాలను నమోదు చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా మేనేజర్ పి. అజయ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతమైన ఆహారంతోనే మెరుగైన జీవనం సాధ్యం

**ప్రతి ఒక్కరూ తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




**ములుగు జిల్లా, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):**

నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే మెరుగైన జీవనం సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ ఆహారంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ఈట్ రైట్ వాక్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఈట్ రైట్ వాక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను చేపడుతుందని ఇందులో భాగంగా ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఈట్ రైట్ వాక్ ను అవగాహన ర్యాలీని నిర్వహించామని తెలిపారు. మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యంపై దాదాపు 90 శాతం ప్రభావం చూపుతుందని, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఉత్తమ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతిరోజు ప్రజలు రోజువారి కార్యక్రమాల హడావిడిలో పని భారంతో కూడిన జీవనశైలిలో సతమతమవుతూ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అందుబాటులో బయట లభించే అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల చిన్న వయస్సులోనే క్యాన్సర్, గుండెపోటు వంటి ప్రమాదకర వ్యాధులు పెరుగుతున్నాయని, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. పొంచి ఉన్న అనారోగ్య ఉపద్రవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆహారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఆహారమే మహాభాగ్యం అనే అంశాన్ని గుర్తు చేసుకుంటూ జంక్ ఫుడ్ స్వస్తి పలుకుతూ తాజా కూరగాయలు, వేడి భోజనం, ఇంట్లో వంటకాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు రోజువారీ జీవితంలో పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు. తిను బండారాలు, భోజనశాలలు, అల్పాహార కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, భోజన తయారీ ఉపయోగించే ముడి సరుకుల నాణ్యత ప్రమాణాలను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి సి హెచ్ జగదీశ్వర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ వెంకయ్య, సి.హెచ్.సి వైద్యాధికారి సురేష్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో రైతుల సమస్యలపై సమావేశం



**భూపాలపల్లి, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతుల సమస్యలపై సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని పలువురు రైతులు వర్షాకాలం వరి పంటకు సంబంధించిన బోనస్ డబ్బులు ఇప్పటివరకు తమ ఖాతాల్లో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వారు పలుమార్లు వ్యవసాయ అధికారుల వద్దకు, బ్యాంకుల వద్దకు తిరిగినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. కలెక్టర్ కి కూడా పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. దీనిపై రవి పటేల్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో సన్నవల పంటలకు క్వింటాల్‌కు ?500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. రైతులను అధికారుల చుట్టూ తిప్పించడం అన్యాయం అని విమర్శించారు. జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించి రైతుల బోనస్ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో టీఆర్పీ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా మరియు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఏ ప్రభుత్వం వచ్చినా రైతులకు న్యాయం చేయడంలో విఫలమవుతోందని, ప్రకృతి ఒడిదుడుకులను ఎదుర్కొని పంట పండించిన రైతులకు అధికారులు అన్యాయం చేయడం సహించబోమని రవి పటేల్ అన్నారు. రైతులకు ఏ సమస్య వచ్చినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారం రోజులలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇచ్చిన గడువులో సమస్య పరిష్కారం కాకపోతే, టీఆర్పీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని రవి పటేల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.



## ‘రాయవలస’లో ఏం జరిగింది?

రేసన్ ప్రొడక్షన్స్ తమ తొలి చిత్రమైన ‘రాయవలస’ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఊరి జీవితం, నిజ సంఘటనల ఆధారంగా మనసును తాకే కథతో గోపీ కృష్ణ జె నిర్మిస్తున్నారు. అమెరికా నుంచి వచ్చిన ఎన్‌ఆర్‌ఐ మహిళా దర్శకురాలు రాధిక ఒకే షెడ్యూల్‌లో చిత్రీకరణను పూర్తి చేశారు. కార్తిక్‌ని హీరోగా పరిచయం చేసి నవ యువ కథానాయ కుడుగా ఆవిష్కరించడం ప్రేక్షకులలో మంచి స్పందన తెచ్చింది. అమెరికాలో పెరిగిన కార్తిక్ సింగర్‌గా ఎన్నో వేదికలపై ప్రదర్శనలు ఇచ్చారు. సింగర్ మాత్రమే కాక, వెబ్ సిరీస్‌లు, షార్ట్ ఫిల్మ్స్, ఎన్నో ప్రైవేట్ ఆల్బమ్‌లలో నటించి, రైటర్, లిరిసిస్ట్, డ్యాన్సర్‌గా ప్రతిభ చాటారు. హీరో, టైటిల్‌ను విద్యార్థుల మధ్య ఒక కాలేజీలో గ్రాండ్‌గా లాంచ్ చేయడం, డెబ్యూ హీరో కార్తిక్ జయంతి పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌తో ప్రజలు, సినీ ప్రముఖుల దృష్టిని వెంటనే ఆకర్షించింది. నిజ ఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ఒక రైస్‌మిల్ యజమాని రాజు జీవితం చుట్టూ తిరుగుతుంది. కుటుంబం, స్నేహితులు, గ్రామ పిల్లలతో సాగుతున్న అతని జీవితంలో హీరోయిన్ ప్రవేశం అనూహ్య మలుపులు తీసుకువస్తుంది. భావోద్వేగం, యాక్షన్, సంగీతంతో కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనుంది అని మేకర్స్ అన్నారు.




# బ్లాక్ బస్టర్ టాక్‌తో ‘రాకాస’ ప్రభంజనం

**రెండు రోజుల్లోనే రూ. 10.30 కోట్ల వరల్డ్ వైడ్ వసూళ్లు!**

జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల ‘రాకాస’ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీకి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న రిలీజ్ చేశారు. సినిమా సూపర్ హిట్ టాక్‌తో తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్‌సీస్‌లోనూ దూసుకెళ్తోంది. ఏపీ, తెలంగాణలో శ్రీలక్ష్మీ నరసింహా మూవీ మేకర్స్ బ్యానర్‌పై విడుదలైన చిత్రాన్ని ఓవర్‌సీస్‌లో అథర్వణ భద్రకాళి పిక్చర్స్ భారీ ఎత్తున రిలీజ్ అయ్యింది. డిఫరెంట్ ప్రమోషనల్ స్ట్రాటజీతో ‘రాకాస’ సినిమాపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. రెండు రోజుల్లోనే సినిమా వరల్డ్ వైడ్‌గా రూ. 10.30 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టటం విశేషం. శుక్ర, శనివారాల్లో సినిమాకు వచ్చిన రెస్పాన్స్ ఆదివారానికి డబుల్ అయ్యింది. 24 గంటల్లోనే 60 వేలకు పైగా టికెట్స్ సేల్ కావటం సినిమాపై ఉన్న పాజిటివ్ బజ్‌కు నిదర్శనమని ట్రేడ్ సర్కిల్స్ చెబుతున్నాయి. జీస్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల సినిమాను రూపొందించిన తీరు, డైరెక్టకర్ మానస శర్మ టేకింగ్ సహా ఇతర నటీనటులు, టెక్నీషియన్స్ పని తీరుని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. నిర్మాతగా నిహారిక తన తొలి చిత్రం ‘కమిటీ కుర్రోళ్లు’తో బ్లాక్ బస్టర్ సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో బ్లాక్ బస్టర్ హిట్‌ను సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్, నయన్ సారిక గ్లామర్, గెటప్ శ్రీను, బ్రహ్మాజీ తదితరులు ఎంటర్‌టైన్ చేసిన విధానం ప్రేక్షకుల మన్ననలు పొందుతున్నాయి.

# శక్తివంతమైన గోండ్ మహిళగా..



రష్మిక మందన్న లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న ఫీమేల్ -సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘మైసా’. దర్శకుడు రవీంద్ర పుల్లే దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. రష్మిక పుట్టినరోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో రష్మిక గాయాలతో నిండిన, యుద్ధం చేసినట్లుగా కనిపించే లుక్‌లో కనిపిస్తోంది. ఆమె ముఖం మీద మట్టి, పొగ, రక్తపు మరకలు కనిపి స్తుండగా, ముక్కు, చెంపలు, నుదుటిపై ఉన్న గాయాలు ఆమె పాత్ర ఎదు ర్కొన్న క్రూరత్వాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. అయినప్పటికీ, ఆమె కళ్లలో కనిపించే ఆగ్రహం, తీవ్రత మాత్రం ఏమాత్రం తగ్గలేదు. ఆ పాత్రకు అవసరమైన రా ఫెరోసిటీని అద్భుతంగా ప్రతిబింబిస్తోంది. గోండ్ తెగల సాంస్కృతిక నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రష్మికను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఓ శక్తివంతమైన గోండ్ మహిళగా కనిపించనున్నారు. ఎమోషన్స్, హై-ఆక్టేన్ యాక్షన్ మేళవింపుతో, ఈ చిత్రం పాన్-ఇండియా స్థాయిలో భారీగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలలో నటిస్తున్నారు.


# 15 ఏళ్ల ప్రాయంలోనే డీప్‌ఫేక్ వేధింపులు

**నాటి చేదు జ్ఞాపకాలపై జాన్వీ కపూర్ భావోద్వేగం!**



అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా సినీ రంగంలో అడుగుపెట్టిన జాన్వీ కపూర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతోంది. బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూనే, తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు ‘పెద్ది’ సినిమాతో సిద్ధమవుతోంది. అయితే తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న జాన్వీ తన జీవితంలో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని వెల్లడించి అందరినీ ఆలోచనలో పడేసింది. జాన్వీ కపూర్ మాట్లాడుతూ, తాను కేవలం 15 ఏళ్ల వయసులోనే డీప్‌ఫేక్ టెక్నాలజీ కారణంగా ఒక విచిత్రమైన ఘటనను ఎదుర్కొన్నానని తెలిపింది. “అప్పుడు నేను స్కూల్‌లో చదువుకుంటున్నాను. ఒక రోజు నా ఫ్రెండ్ ఒక అశ్లీల వెబ్‌సైట్‌లో నా ఫోటో ఉందని చెప్పాడు. అది నిజానికి నా ఫోటో కాదు... డీప్‌ఫేక్ ద్వారా తయారు చేసిన ఫోటో” అని ఆమె చెప్పుకొచ్చింది. ఈ సంఘటన తనపై తీవ్ర ప్రభావం చూపిందని జాన్వీ వెల్లడించింది. “ఆ ఫోటో గురించి తెలిసినప్పుడు నేను చాలా షాక్‌కు గురయ్యాను. ఏమి చేయాలో అర్థం కాలేదు. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డాను. అదే సమయంలో సోషల్ మీడియా లో నైతికత ఎంత తక్కువగా ఉందో నాకు అర్థమైంది” అని ఆమె తెలిపింది. అప్పుడే నేను గ్రహించాను... భవిష్యత్తులో కూడా ఇలాంటి విషయాలు ఎదురవుతాయని. అందుకే ఇప్పుడు ఇలాంటి డీప్‌ఫేక్ ఫోటోలు వచ్చినా వాటిని ఎక్కువగా పట్టించుకోను అని జాన్వీ కపూర్ స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో టెక్నాలజీ దుర్వినియోగం ఎలా వ్యక్తిగత జీవితాలను ప్రభావితం చేస్తుందో ఈ ఘటన మరోసారి చూపిస్తోంది. ముఖ్యంగా డీప్‌ఫేక్ వంటి టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, సెలబ్రిటీలే కాక సాధారణ ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే, జాన్వీ కపూర్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉంది. తెలుగు చిత్రం ‘పెద్ది’తో పాటు బాలీవుడ్‌లో కూడా వరుస ప్రాజెక్టులతో ఆమె కెరీర్ పీక్‌లో కొనసాగుతోంది.

# యూనిక్ సైకలాజికల్ థ్రిల్లర్



మలయాళ సినిమా తన సహజమైన కథనం, సాంకేతిక నైపుణ్యంతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అగ్రశ్రేణి మలయాళ చిత్ర నిర్మాతలు ఇప్పుడు ప్రముఖ తెలుగు స్టార్లతో కలిసి పనిచేస్తున్నారు. ‘మిన్నల్ మురళి’ ఫేమ్ బాసిల్ జోసెఫ్, అల్లు అర్జున్‌తో ఒక సినిమాకు దర్శకత్వం వహించడానికి సిద్ధమవుతుండగా, ‘కిష్కింధ కాండం’, ‘ఏకో’ చిత్రాలతో పేరొందిన దిన్‌జీత్ అయ్యతన్, ప్రభాస్‌తో ఒక ప్రాజెక్ట్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తెలుగులో యూనిక్ సైకలాజికల్ థ్రిల్లర్ వస్తోంది. గతంలో మలయాళ-తమిళ ద్విభాషా థ్రిల్లర్ మమ్ముట్టి ‘స్ట్రీట్ లైట్స్’కి దర్శకత్వం వహించిన సినిమాటోగ్రాఫర్ షామ్‌దత్, ఇప్పుడు ‘చౌర్య పాఠం’లో ఆకట్టుకున్న ఇంద్ర రామ్ హీరోగా నటిస్తున్న ఈ కొత్త చిత్రంతో తెలుగులో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. వి. చూడామణి ఈ చిత్రాన్ని వి డ్రీమ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 2 గా నిర్మిస్తున్నారు. ఆదివారం హీరో విజరు సేతుపతి ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఆవిష్కరించారు. ‘డోంట్ స్లీప్’ అనే ఆసక్తికరమైన టైటిల్‌తో ఈ సైకలాజికల్ థ్రిల్లర్ అలరించనుంది. ఫస్ట్-లుక్ పోస్టర్ లో రవీంద్ర విజరు పాత్ర, తుపాకీతో మంచు పర్వతాల మీదుగా ఇంద్ర రామ్‌ను వెంబడిస్తుండగా, ముందు భాగంలో హీరో కళ్ళు మూసుకుని, నుదుటిపై కట్టుతో కనిపించడం ఆసక్తికరంగా ఉంది. ఎమోషనల్‌గా, టెక్నికల్‌గా ఈ చిత్రం గొప్ప సైకాలజికల్ థ్రిల్లర్ అనుభూతిని ప్రేక్షకులకు అందించబోతుంది. ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు. ఇంద్ర రామ్, రవీంద్ర విజరు, తబా రీమా, జ్యోతి బెనర్జీ, సునీల్ థాపా, ఆడుకలం నరేన్, కల్ప లత, అనీష్ కురువిల్లా, వెన్నెల కిషోర్, నాగి జబర్దస్త్, డాక్టర్ భద్రమ్, రఘుబాబు తదితరులు. నటిస్తున్న ఈ చిత్రానికి డైరెక్టర్, డీఓపీ : షామ్‌దత్, కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు: సజీర్ బాబా, లూనా జబిన్, నిర్మాత: వి చూడామణి, సంగీతం: గోకుల్ హర్షన్, ప్రొడక్షన్ డిజైన్: మోనికా రామకృష్ణ.

Editor, Publisher & Owner by Reddy Shekar, 3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463